తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

### మట్టి తరలింపుకుసై...

# మరమ్మతులకు నైనై!


సత్యవేడులో రోడ్లు దుస్థితి

సత్యవేడు, మే 8 ప్రభాతవార్త: సత్యవేడు నుంచి తమిళనాడుకు భారీగా మట్టి తరలింపు జోరుగా సాగుతోంది. ఈ వ్యవహారంలో ఎవరైనా తలదూరిస్తే కేసులు పెడతాం...మీ అంతు చూస్తామని బెదిరింపులు చేస్తున్నారు. ఈ భారీ మట్టి దోపిడీ కారణంగా అనేక గ్రామాల రోడ్లతో పాటు సత్యవేడు ప్రధాన రహదారులు దుస్థితికి చేరుకుంది. చినుకు పడితే ఈ రోడ్ల మీద ఏర్పడ్డ చిన్న చిన్న గోతుల్లో వర్షపునీరు నిల్వచేరి ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. గాంధీ విగ్రహం ముందు ప్రాంతం, శ్రీకాళహస్తి బస్టాండ్‌లోని నాయుడు మెస్ సమీప వద్ద సిమెంటు రోడ్ల మీదే పెద్ద పెద్ద గోతులు వాహన చోదకులను, స్థానికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ గోతుల్లో వర్షపునీరు ఉన్న విషయం తెలియక అందులో వాహనాలు దించి నానా అవసరపడుతున్నారు. దీనికి తోడు సత్యవేడు-చెన్నై రోడ్డులోని తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా తయారైంది. తమిళనాడు నుంచి సత్యవేడుకు వాహనాల వస్తే సరిహద్దు ప్రాంతం వద్ద నానా అవస్థలు పడాల్సిందే. వాహనాల ఊపుడు.. దమ.. ధమా అనే శబ్దాలు, ఎప్పుడూ వాహనాలు ఆగిపోతాయో తెలియని పరిస్థితి. గత ఏడాది పైగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఉగాది లోపు రోడ్లన్నీ బాగు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆ దిశగా గుంతల మీద కనీసం అతుకులు కూడా వేసిన పాపాన పోలేదు. సంబంధిత రోడ్ల భవనాల శాఖ ఏఈ కుర్చీ, ఇన్‌చార్జితో సాగుతోంది పాలకులు ప్రజాప్రతినిధుల విషయానికొస్తే ఆధిపత్య పోరు మా మనుషులకే పదవులు, మా వారికే అన్ని అనే విధంగా ముందుకు పోతున్నారే తప్ప, రహదారుల మరమ్మతుల విషయాలపై శ్రద్ధ చూపిన దాఖలాలు లేవు. ఇక సత్యవేడు- ఊత్తుకోట రోడ్డు బలోపేతంకు నిధులు మంజూరైంది. కాంట్రాక్టర్ నాలుగు కి.మీ వరకు పనులు చేసి పత్తా లేకఉండా పోయారు. ఆ విషయాలపై కూడా చొరవ తీసుకునే దిక్కే లేదు. ఈ కారణంగా ఈ మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### క్షేత్రస్థాయి పర్యటనతోనే...

# సానుకూల ఫలితాలు

**-ప్రజలతో మమేకం కావాలని జిల్లా కలెక్టర్‌లకు సిఎం నిర్దేశం**



రాష్ట్రస్థాయి జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్షా సమావేశంలో శుక్రవారం రెండవరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, చిత్తూరు జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు

తిరుపతి/చిత్తూరు, మే 8 ప్రభాతవార్త బృందం: జిల్లా కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసినపుడే ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుందని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు నిర్దేశం చేశారు. ప్రతి శుక్రవారం కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రస్థాయి జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్షా సమావేశంలో శుక్రవారం రెండవరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ దూడీ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షి ంచడం కోసం కలెక్టరు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు నెలకు నిర్దేశిత రోజులు క్షేత్రస్థాయిలో జనం మధ్యనే గడపాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. శాఖాధిపతులు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పేర్కొన్నారు. ఫీల్డ్ విజిట్‌ను అధికారులు. ఆర్టీజీఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని సిఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. తమ సందర్శన తేదీ, గ్రామం/పట్టణం, పరిశీలన వివరాలు, గుర్తించిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదుపరి ఫాలో అప్ వంటి అన్ని వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశించారు. అధికారులకు వచ్చిన ఫిర్యాదులను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని, వాటిని ఎన్ని రోజుల్లో పరిష్కరించారన్న విషయాన్ని ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ద్వారా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సూచించారు. సాంకేతికత, మానవీయత రెండూ ముఖ్యమని సిఎం చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, అదే సమయంలో మానవీయ కోణంతో ఆలోచించి ప్రజలకు సేవలు అందించడం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం సాంకేతికతపైనే ఆధారపడి యాంత్రికంగా కాకుండా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి పట్ల కరుణతో స్పందించాలని అధికారులకు ఆయన హితవు పలికారు. పాలనా వ్యవస్థలో వేగం, పారదర్శకతతో పాటు మానవతా విలువలకు పెద్దపీట వేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఫైళ్ల క్లియరెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం (పీజీఆర్ఎస్), టెక్నాలజీ వినియోగం వంటి పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, కాగితాలు తీసుకుని పక్కన పడేయడం కాదని, సమస్య పరిష్కారమైతేనే ప్రజల్లో ప్రభుత్వపై విశ్వాసం పెరుగుతుంది" అని అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా ఇప్పటికే 29 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని, డిసెంబరు నాటికి వంద శాతం ప్రభుత్వ సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని లక్ష ్యం నిర్దేశించారు. ఈ సమీక్షలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ,మంత్రులు అనగాని

### శ్రీ చెంగాళమ్మ ట్రస్ట్ బోర్డు నియామకానికి...

# తాత్కాలిక బ్రేక్!

**-నిరాశలో ఆశావహులు**



సూళ్లూరుపేట, మే 8 ప్రభాతవార్త: సూళ్ళూరు పేటలోని శ్రీ చెంగాళమాత పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నియామకానికి తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు సమాచారం. గత నెల 27 తేదీన ట్రస్ట్ బోర్డు నియామకానికి దేవాదాయ శాఖ తరపున నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆశావహులు జోరుగా ట్రస్ట్ బోర్డు పదవులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ నుంచి అసలు సంగతి మొదలైంది. 2009వ సంవత్సరంలో తానే వంశపారంపర్య ధర్మకర్త నంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లి అక్కడి నుండి ఉత్తర్వులు తెచ్చుకుని హడావిడి చేసిన అర్వభూమి చంద్రశేఖర్ రెడ్డి తిరిగి మరల రంగంలోకి వచ్చాడు. తనకు వంశపారం పర్య ధర్మకర్తనం అంటూ గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి ఉందని దీనిని పరిశీలించి న్యాయం చేయాలంటూ తిరిగి అర్వ భూమి చంద్రశేఖర్‌రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ పిటిషన్‌ను పరిశీలించిన రాష్ట్ర హైకోర్టు జడ్జి గత నెల 27 తేదీన జారీ చేసిన ట్రస్ట్ బోర్డు నియామక నోటిఫికేషన్ను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ మే ఆరో తేదీన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కోర్టు వేసవి సెలవులు అనంతరం ఈ పిటిషన్ను పరిశీలిస్తామని జడ్జి తన ఉత్తర్వులులో పేర్కొన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా జూన్ 10వ తేదీ వరకుకోర్టులకు వేసవి సెలవులు ఉండడంతో తర్వాతే ఈ పిటీషన్ విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆశావహులు తదుపరి కోర్టు ఆదేశాలు వచ్చేవరకు వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం నెలకొన్న పరిణామాలతో ఆశావహులు నిరాశకు లోనయ్యారు. కూటమి ప్రభుత్వంఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాలుగా శ్రీచెంగాళమ్మ ట్రస్ట్ బోర్డు నియామకానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఒకవైపు వర్గ పోరు మరోవైపు కోర్టు అభ్యంతరాలతో ట్రస్ట్ బోర్డు నియామకం ఆలస్యం అవుతూనే ఉంది. మరోవైపు అమ్మ ఆశీస్సులు ఎవరికి అందజేస్తుందా అని పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కన్నుల పండువగా స్వర్ణరథోత్సవం

**ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం**



చంద్రగిరి, మే 8 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసి యున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక వసంతోత్స వాలలో శుక్రవారం స్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. తదుపరి స్వామివారిని వసంత మంపడపానికి వేంచేపుచేసి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, పసుపు, చందనం, తేనె, కొబ్బరినీళ్ళతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకృతులై స్వర్ణరథంపై అధిష్టించి తిరుమాడ వీధులల విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, అనుంబట్టు ధనశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగకుమార్, నారాయణాచార్యులు, అర్చక బృందం పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన లారీ!


అగ్ని ప్రమాదానికి గురైన లారీ

రేణిగుంట,మే 8 ప్రభాతవార్త: రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం సర్కిల్ వద్ద లారీ అగ్నికి ఆహుతి అయిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా రామకృష్ణాపురం సర్కిల్ వద్ద ఓ లారీ చెన్నై రేణిగుంట వైపు వస్తుండగా టైర్ల వద్ద మంటలు రాజుకున్నాయి. స్థానికులు ఎంత ఆర్పాలని ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. ఫైర్ ఇంజన్ అక్కడకు చేరుకునే సరికి అగ్ని కీలలు ఎగసిపడి లారీ మొత్తం అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న రేణిగుంట అర్బన్ ఎస్సై ధర్మారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. రేణిగుంటలో ఫైర్ సర్వీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకుడు కార్తిక్ డిమాండ్ చేశారు. ఫైర్ స్టేషన్ రేణిగుంటలో ఉండి ఉంటే లారీ పూర్తిగా దగ్ధం అయ్యేది కాదన్నారు. లారీ కాకుండా అదే ఏదైనా ప్రయాణికులు ప్రయాణించే వాహనం అయి ఉంటే పరిస్థితి ఏమిటంటూ ప్రశ్నించారు.

- రూపు రేఖలు మారనున్న పట్టణం
- సరైన డ్రైనేజీ వ్యవస్థలేకనే ఇబ్బందులు
- పెరుగుతున్న పట్టణ విస్తీర్ణం

### రూ.32కోట్లతో మురుగునీటి...

# కాలువలకు మోక్షం!


శ్రీకాళహస్తిలో పేరుకుపోయిన కాలువ

శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని పురాతన కాలం నాటి మురుగునీటి కాలువలకు మోక్షం లభిస్తుంది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ భవానిప్రసాద్ అందించిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం లోని మురుగునీటి కాలువల నిర్మాణానికి ఎపియుఎఫ్ఐడిసి పథకంలో రూ.32కోట్లతో నిర్మించుటకు అనుమతి లభించిందన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మున్సిపాలిటి పరిధిలోని నాలుగుమాడావీధుల్లో 1972లో అప్పటి పాలకులు పవార్‌కుటుంబానికి చెందిన వారు నాటి అవసరాలకు అనుసరించి మురుగునీటి కాలువలను నిర్మించారు. తరువాత కాలువలను గురించి పట్టించుకోలేదు. అయితే గత పదేళ్లుగా పరిస్థితి పరిశీలిస్తే నాలుగు మాడా వీధుల్లో ఇళ్ళ వ్యవస్థ కనుమరుగైంది. నాడు పవార్ కుటుంబీకులు, ఉన్న అతి కొద్ది ఇళ్ళ అవసరాలకు తగ్గట్టు కాలువలు నిర్మించారు. కానీనేడు నాలుగు మాడా వీధుల్లో ఎటు చూసినా 'లాడ్జిలు' వచ్చాయి. ఆవగింజంత స్థలం లభించినా అక్కడ లాడ్జిలను నిర్మిస్తున్నారు. ఇకపట్టణంలోని ప్రధా కాలువలైన మంచినీళ్ళ గుంట నుంచి అయ్యలనాడు చెరువులోకి వచ్చే కాలువ, అలాగే వెలం పాళెం నుంచి జయరామారావు వీది, పెద్దమసీదు వీధిల గుండా ఓటేరు కాలువలోకి వెళ్ళె కాలువ,నాలుగు మాడావీధుల నుంచి వెళ్ళె ఓటేరు కాలువ కాలువ,అలాగే కొత్తపేట నుంచి వచ్చే కాలువలను ఆధునీకరించుటకు నిర్ణయించారు.

**పానగల్‌లో కాలువల వ్యవస్తే ప్రశ్నార్థకం:**

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో మరో సెమి పట్టణంగా పానగల్ ఉంది. ఇక్కడ మురుగునీటి వ్యవస్తే లేదు. ఆరకొరా కాలువలు నిర్మించినా వాటిలో మురుగునీరు పారటం లేదు. దాంతో పారిశుద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. పానగల్‌లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రెండేళ్ళ క్రితం పానగల్ నేడు అంతా కమర్షియల్‌గా మారింది. ఒక్కడ కూడా బడా హోటళ్లు,వ్యాపార సంస్థలు పెచ్చు పెరిగాయి. దాంతో ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు భూగర్భ డ్రైనేజ్‌ను ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ప్రత్యేక బృందాలను రప్పించారు. కానీ భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ సమంజసం కాదని తొసిపుచ్చారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమే కానీ డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకుండా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**కూటమి వచ్చాక :**

శ్రీకాళహస్తిలో కూటమి ప్రభుత్వం వచ్చాక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన పాలనతోపాటు సదుపాయాలు కల్పించుటకు ప్రణాళికలు రూపొందించుకొని అమలుచేస్తున్నారు. మొట్టమొదట ప్రత్యేక నిధులు రూ.60లక్షలు సాధించి ఓటేరు కాలువను శుభ్రం చేయించారు. తరువాత పట్టణంలోని డ్రైనేజ్ వ్యవస్థను క్రమబద్దీకరించుటకు నిర్ణయించారు. మున్సిపల్ మంత్రితో పలుమార్లు చర్చించారు. ఈనేపథ్యంలో రూ.32కోట్లతో పట్టణంలోని చిన్న మధ్యతరహా పెద్ద కాలువలను నిర్మించుటకు ఎపియుఎఫ్ ఐడిసికి అప్పగించారు. వారు ఇక్కడ ఎక్కడెక్కడా కాలువలు నిర్మించాలనే అంశంను పరిశీలించారు. వారే పనులను చేస్తారు. దాంతో శ్రీకాళహస్తి రూపు రేఖలు మారనున్నాయి.

### చూడ అభివృద్ధిపై...

# సిఎంతో చర్చించి నిర్ణయాలు

- చూడ పరిధిలో 27 ప్రదేశాల్లో ప్రభుత్వ భూములు గుర్తింపు
- చూడ ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్


చూడ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహిస్తున్న ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్‌లు

చిత్తూరు, మే 8 ప్రభాత వార్త: చూడ అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు తో చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని చూడ ఛైర్‌పర్సన్ కఠారి హేమలత అన్నారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం చూడ ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్‌లు చూడ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో చూడ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ తిమ్మసముద్రం గ్రామంలో హౌసింగ్ లేఅవుట్లకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసివుందని, ఇందుకు అవసరమైన మౌళిక వసతులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. అలాగే లైసెన్స్ సర్వేయర్లు, ఆర్కిటెక్చర్ ఇంజనీర్లు చూడకు చెల్లించాల్సిన ఫీజులను త్వరితంగా చెల్లించేలా సమావేశం తీర్మానించింది. అలాగే చూడ పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి పనులను పాలకమండలి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమోదించింది. సిఎం చంద్రబాబునాయుడు త్వరలో జిల్లాలో పర్యటించనుండటంతో అప్పుడు చూడలో జరిగే అభివృద్ధి పనులపై సిఎం దృష్టికి తీసుకెళ్ళి చర్చించడం జరుగుతుందని చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత అన్నారు. జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ మాట్లాడుతూ చూడ పరిధిలో ఆదాయ వనరులు కలిగిన ప్రాజెక్టులను చేపట్టడానికి అనువైన ప్రభుత్వ, డికెటి భూములను గుర్తించే ప్రక్రియలో భాగంగా సంబంధిత ఆర్డీఓలు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్ఎఆర్ఆర్ యాక్ట్-2013 కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. భూ బ్యాంక్ మోనిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు, పీలేరు, జీడినెల్లూరు, యాదమరి, ఎస్ఆర్ పురం, బంగారుపాళ్యం, సదుం, కలకడ, కలికిరి, కెవిపల్లి, గుడిపాల, ఐరాల, చిత్తూరు రూరల్, తవణంపల్లి, రొంపిచెర్ల, పులిచెర్ల, సోమల, నిమ్మనపల్లి, వాల్మీకిపురం, చౌడేపల్లి, గుర్రంకొండ, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో ప్రభుత్వ, డికెటి భూములు, గుట్టలు తదితరాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ భూముల్లో అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడానికి త్వరలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఓఎస్డీ వెంకటసుబ్బయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఇఇ చంద్రశేఖర్, సిపిఓ చంద్రమోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి షణ్ముగం, కార్యదర్శి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# తోటి వేషంలో...గంగమ్మ అభయం

- తోటి వేషంతో మొక్కలు తీర్చుకున్న భక్తులు
- మంత్రిచే గంగమ్మ సారె
- గంగమ్మ ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ



తిరుపతి,మే 8ప్రభాతవార్త: తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో శుక్ర వారం ఉదయం తోటి వేషంలో గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారిని చిన్నారులు, పెద్దలు మొక్కుబడుల్లో శరీరమంతా తెల్లని నాముకొమ్ముతో రాసుకుని ఎర్రటి కుంకుమ పొడి చుక్కలు, కుంకుమ బొట్టులు పెట్టుకుని చేతిలో వేపాకుమండలు.తలపై కళ్ళదుత్తలతో గంగమ్మను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఈఓ ఎ.జయకుమార్, బోర్డు సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులకు ప్రశాంత దర్శనం చేయిస్తున్నారు.



**తాతయ్యగుంట గంగమ్మకు...మంత్రి సత్యకుమార్ సారె :**

తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మకు జాతర వేడుకల్లో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ సారె సమర్పి ంచారు. శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకురి స్వయంగా తలపై సారెను తీసుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు,పూలు, పండ్లుతో సమర్పించారు. ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఈఓ జయకుమార్,అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, తిరుపతి జిల్లా బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, అనూష రామకృష్ణ, దీపక్ యాదవ్, చంద్రశేఖర్ రాయల్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సాయి ప్రసాద్, వరప్రసాద్, భాస్కర్, నవీన్ రాయల్, రెడ్డి బాబు, పార్థసారథి, మల్ల కుప్పం శేఖర్ పాల్గొని గంగమ్మకు సారె సమర్పించారు.

**జిల్లా ఎస్పీ చొరవతో..గంగమ్మ ఆలయానికి తొలగిన దిగ్బంధనం**

తిరుపతి, మే 8ప్రభాతవార్త: తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయాని కెళ్ళే దారులను బారికేడ్లతో కొందరు పోలీసు అధికారులు అత్యుత్సాహంతో మూసేసి దిగ్బంధనం చేసిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి చాటింపుతో మొదలైన జాతరవేడుకల్లో బుధవారం ఉదయానికి ప్రధాన మార్గాలన్నీ పూర్తిగా కొందరు పోలీసుల అవగాహన రాహిత్యం, అనాలోచితంగా మూసేసి భక్తులు,నగరవాసులు ఎటూ వెళ్ళలేని పరిస్థితి చేశారు. దీనిపై గురువారం ఉదయం వార్త దినపత్రికలో గంగమ్మా... నీ దరికీ దారేదీ!? -ఎటూ వెళ్ళాలో...ఎలా చేరాలో తెలియని ఇబ్బందులు,ప్రధాన జాతరకు ముందే పోలీసుల అత్యుత్సాహం శీర్షికతో ప్రజలు బాధలు ప్రచురించింది. దీన్ని గమనించిన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్వయంగా చొరవ తీసుకుని సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు చేశారు. దీంతో గురువారం సాయంత్రానికి ఆలయానికి వెళ్ళే దారులన్నీ దిగ్బంధనం నుండి దారులు తెరచుకున్నాయి. అన్ని వాహనాలను అనుమతించి భక్తులకు ఊరట కలిగించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**

33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా శనివారం కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కోఛైర్మన్ ప్రతాప్, ఎండి సోమశేఖర్ తెలిపారు. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల దాకా విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎపిఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు అధిక సంఖ్యలో హాజరు

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ – 2026 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కన్వీనర్ ఆచార్య శ్రీనివాసకుమార్ తెలిపారు. శు క్రవారం రెండు షిఫ్టులలో పరీక్షలు నిర్వహించామన్నారు. మొదటి సెషన్ పరీక్షకు 16303మందికిగాను 13063 మంది పరీక్షలకు 80.13శాతం మేర హాజరయ్యారన్నారు. రెండో సెషన్ పరీక్షకు 8325మందికి గాను 6817మంది 80.70శాతం మేర హాజరైనట్లు చెప్పారు. మొత్తం 24628మందికి గాను 19880మంది 80.72శాతం మేర పరీక్షలు రాసినట్లు తెలిపారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఎపిఎస్‌సిహెచ్‌ఇ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ద్రవిడ వర్సిటీ పాలనవిభాగంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ మెర్సీ జ్యోతి పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం పట్ల సిఎం ప్రత్యేక చొరవ

**– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్**



**కుప్పం, మే 8 ప్రభాతవార్త :**

కుప్పం నియోజకవర్గంలో ఉన్న పేదల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం గోనుగూరు గ్రామంలో జరిగిన సంజీవని ప్రాజెక్టు అవగాహన గ్రామసభలో ఆయన ప్రసంగించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పథకం అమలులో ఉందన్నారు. ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేపట్టి వారి ఆరోగ్య వివరాలు డిజిటల్‌రూపంలో భద్రపరచడం జరుగుతుందన్నారు. అత్యవసర వేళల్లో ఎవరికైనా వైద్యం అవసరం అయితే నిపుణులైన వైద్యులచే వైద్య సేవలు అందిస్తారన్నారు. అన్ని పిహెచ్‌సి కేంద్రాల్లోను ఈ ప్రాజెక్టు అమలులో ఉందన్నారు. ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన జబర్దస్త్ టీం కిరాక్ ఆర్‌పి

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**



మండలంలోని మల్లానూరులోని అన్న క్యాంటీన్‌ను శు క్రవారం జబర్దస్త్ బృందం సభ్యుడు కిరాక్ ఆర్‌పి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ భోజనంకు వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అతను కూడా స్వయంగా భోజనం చేసి ఆహారం నాణ్యతగా ఉందని పేర్కొన్నారు. అతనికి టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ అధ్వర్యంలో నాయకులు ఘన ంగా సత్కరించారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, కార్పొరేషన్ డైరెక్టర్ మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు విభూషణ్, మోహన్, సంజీవి,సుబ్బు, గుణశేఖర్ తదితరులు పాల్గొనా న్నరు.

## కడ ఎపిడిగా శ్రీనివాసులు రాజు

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**

కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా శ్రీనివాసులు రాజు నియమితులయ్యారు. ఈయన ఇదివరకు కుప్పం ఆర్డీఒగా పనిచేశారు. ఇటీవలే సంజీవని ప్రాజెక్టు ఎసో ్యగా ప్రభుత్వం నియమించింది. మరలా కడ ఎపిడిగా ఆయనను నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపడతారని సమాచారం.



## ఎక్కడెక్కడో తిరిగా తగ్గని గాయం...

**సిహెచ్‌సిలో నయం అయింది**

**పూతలపట్టు, మే 8 ప్రభాతవార్త :**

చిత్తూరు పట్టణంలో నివాసం ఉంటున్న నారాయణస్వామి నాయుడు కొన్ని సంవత్సరాల క్రితం నుండి షుగర్ వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారు. అయితే కొద్ది నెలల క్రితం కాలు బొటన వేలుకు గాయం తగిలింది. తగిలిని వెంటనే పలు ప్రవేటు హాస్పటల్‌లో చికిత్స చేయించుకున్నారు. కానీ 50 వేలుకు పైగా ఖర్చు అయింది, కానీ గాయం ఏ మాత్రం మానలేదని, పలువురు వైద్యులు కాలి వేలు తీసేయాలి తప్పదు అని చెప్పడంతో పి. కొత్తకోట పంచాయతీలో నివాసం ఉంటున్న నారాయణ స్వామి నాయుడు స్నేహితుడు పి.కొత్తకోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ నందు ఒక్కసారి చికిత్స చేసుకోమని చెప్పగా నారాయణ స్వామి నాయుడు గత వారం నుండి పి. కొత్త కోట హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోగా వైద్యులు గాయం పూర్తిగా మానిందని చెప్పారు. నారాయణ స్వామి నాయుడు ఆనందం వ్యక్తం చేస్తూ వైద్యాధికారులకి ధన్యవాదాలు తెలియజేసారు.

## వినూత్న రైతు పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో వినూత్న వ్యవసాయ పద్దతులు అమలు చేసి విశేష ప్రతిభ కనబరిచిన రైతులను గుర్తించి సత్కరించడానికి విశ్వవిద్యాలయ స్థాపన దినోత్సవం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నాలుగు వినూత్న రైతు పురస్కారాలు ప్రధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర తీర ప్రాంత ప్రతినిధిగా ఒక పురస్కారం, దక్షిణ తీర ప్రాంత ప్రతినిధిగా ఒక పురస్కారం, రాయలసీమ ప్రాంతం ప్రతినిధిగా ఒక పురస్కారం(సదర్న్ జోన్, స్కార్స్ రైన్‌ఫాల్ జోన్), అలాగే రాష్ట్రంలో మహిళా రైతు కోసం ప్రత్యేకంగా ఒక పురస్కారం అందించనున్నారు. ఈ మేరకు రైతులు నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు చేసుకోవాల్సి వుంటుందన్నారు. ఎంపికైన ప్రతి రైతుకు రూ.25 వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, సర్టిఫికేట్‌లను ఎఎన్‌జిఆర్‌ఎయు స్థాపన దినోత్సవం 12 జూన్ 2026న ప్రదానం చేయనున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

**చిత్తూరుహెల్త్, మే 8 ప్రభాతవార్త:**

చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 6 మంది ద్విచక్ర వాహనదారులకు ఫస్ట్ స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 60 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు వెల్లడించిన వివరాల మేరకు ట్రాఫిక్ పోలీసులు గురువారం నగరంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ 6 మంది పట్టుబడ్డారన్నారు. వీరిని శుక్రవారం ఫస్ట్ స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరు పరిస్తే జడ్జి పరిమళా దేవి ఒకొక్కరికి 10 వేల రూపాయలు చొప్పు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ మేరకు ఆరు మంది ద్విచక్ర వాహనదారులు 60 వేల రూపాయల జరిమానా చెల్లించాలని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు తెలిపారు.

## చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మాక్ ఫైర్ డ్రిల్



**చిత్తూరుహెల్త్, మే 8 ప్రభాతవార్త:**

చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రిలో అగ్నిమాపకశాఖ ఫైర్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి మాక్ ఫైర్ డ్రిల్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, అగ్నిమాపక సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, రోగులను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి! అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలి, అనే అంశాలపై మాక్ ఫైర్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలే కీలకమన్నారు. ప్రతి సంస్థలో ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో వుండటంతో పాటి వాటి వినియోగంపై సిబ్బందికి తరచూ శిక్షణ ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అ ప్రమత్తంగా స్పందిస్తే ప్రాణనష్టం, ఆస్తినష్టంను తగ్గించవచ్చునన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లుగా ఊహించి రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అగ్నిమాపక పరికరాలు వినియోగం, అత్యవసర అలారమ్ వ్యవస్థల పనితీరు వంటి అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే ఎలాంటి సమాచారం అందించాలి, సిబ్బంది ఎలా సమన్వయంతో పని చేయాలి! రోగులు, సహాయకులను ఎలా బయటకు తరలించాలి, వంటి అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెడ్ ఎస్.బాలరాజ్, అపోలో మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రంగనాధ్ బిజి, డిఎంహెచ్ఓ ఆఫీసు నుండి అనిల్ కుమార్, ఎల్.శ్రీవాణిలు, ఎఐఎంఎస్ఆర్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, సెక్యూరిటీ

## జర్నలిస్టు హత్య కేసులో నిందితులు అరెస్టు

**పలమనేరు, మే 8 ప్రభాతవార్త:**



పలమనేరు సబ్ డివిజన్ పరిధిలోని వి.కోటకు చెందిన జర్నలిస్టు జగన్మోహన్‌రెడ్డి హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్టు డిఎస్పీ డేగల ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వి.కోటకు చెందిన నిందితులు తమీమ్, సుబాన్ అనే వారిని అరెస్టు చేసి పలమనేరు కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు. నిందితులకు, జగన్మోహన్‌రెడ్డిపై పాతకక్షలున్నాయని దీంతో జగన్మోహన్‌రెడ్డిని ఎలాగైనా హత్య చేయాలని పథకం వేశారన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 28న జగన్మోహన్‌రెడ్డి ఉదయం 6 గంటల సమయంలో వాకింగ్ వెళుతుండగా తమీమ్, సుబాన్ అనే వారు హటాత్తుగా దాడిచేసి కత్తులతో అత్యంత దారుణంగా నరికి హత్య చేశారని వివరించారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు కోసం పోలీసులను రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఐతే నిందితులు గతంలో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితులు కావడంతో అక్కడి కోర్టులో లొంగిపోయారని, వీరిపై పిటి వారెంట్ జారీ చేసి పలమనేరు కోర్టుకు తీసుకు వచ్చామన్నారు. పలమనేరు కోర్టు న్యాయమూర్తి ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారని వీరిని పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తామని తెలిపారు.

## గంగజాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి : డిఎస్పీ



**పలమనేరు, మే 8 ప్రభాతవార్త:** పలమనేరులో అత్యంత వైభవంగా జరిగే గంగజాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పీ డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరూ సహకరించాలని సూచించారు. ఈ నెల 14న గంగమ్మ శిరస్సు ఊరేగింపు. 15న గంగజాతర, 16న జలధి ఉత్సవం ఉంటుందని తెలిపారు. జాతర సందర్భంగా భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అడుగడుగునా సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ముఖ్యంగా జాతర రోజున తొక్కిసలాట లేకుండా చూసుకోవాలని ఎవరైనా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలమనేరు, మే 8 ప్రభాతవార్త:**

పలమనేరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 9న రెండవ శనివారం కావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డిఇఇ జీవన్‌కుమార్ తెలిపారు. 33 కెవి సబ్ స్టేషన్‌లోనూ
మరియు విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా పలమనేరు అర్బన్, పలమనేరు రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లె మండలాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రాష్ట్రంలోని వడ్డెర కుటుంబాల్లో సంబరాలు : రవీంద్ర రాజు



**చిత్తూరు హెల్త్, మే 8 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 92 పట్ల రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని చిత్తూరు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వడ్డెర సమాజ అభ్యున్నతికి దోహదపడే విధంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో కీలకమైందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వడ్డెర వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ జీవో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సినరి రీచార్జీలలో 50 శాతం సబ్సిడీ కల్పించడం, క్వారీలలో వడ్డెరలకు ఉన్న రిజర్వేషన్‌ను 15 శాతం నుంచి 33 శాతానికి పెంచడం పట్ల వడ్డెర కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వడ్డెర కుటుంబాలకు న్యాయం చేసినట్టేనని ఆయన అన్నారు. అదేవిధంగా వడ్డెర్ల సంక్షేమం కోరే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ దేవళ్ల మురళి కృషి ఎంతో ఉంది అన్నారు. ప్రదాన కార్యదర్శి గుర్రప్ప, ఉపాధ్యక్షులు రుద్రయ్య, యువత రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు , యువత టౌన్ ప్రెసిడెంట్ గుణ, మహిళా అధ్యక్ష, కార్యదర్శులు లావణ్య, కుసుమ, ఉపాధ్యక్షులు సుమిత్ర, తదితరులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలిపారు.

## కిషోరి వికాసం కార్యక్రమంలో రక్తహీనతపై అవగాహన

**చిత్తూరు హెల్త్,మే 8 ప్రభాతవార్త:**



వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లో భాగంగా రక్తహీనత, బాలికల ఆరోగ్య సమస్యలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నగరంలోని మంగసముద్రం ఎంపీపీ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాధాన్యతపై వివరించారు. చిన్న వయస్సులో బాలికలకు వివాహం చేయడం వల్ల గర్భధారణ సమయంలో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశముందని, పుట్టే శిశువుల్లో అంగవైకల్యాలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో బాలికల రక్షణ కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో కె. శ్యామ్ సుగుణ కుమారి, సూపర్వైజర్ పుష్పవతి, డీసీపీవో సుబ్రమణ్యం, జీఓ రియల్ ఎన్‌జీఓ ప్రతినిధి రామారావు, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మావతి, అడ్మిన్ సెక్రటరీ కుమార్, ఎడ్యుకేషన్ సెక్రటరీ సతీష్ కుమార్, ఏఎన్ఎమ్‌ధరణి,ఎంఎస్‌కేకళావాణి,సచివాలయసిబ్బంది,అంగన్‌వాడీకార్యకర్తలు ప్రభావతి, పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యంతో ప్రజల మన్ననలు పొందాలి

**– డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి**

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కుప్పం అర్బన్‌పిహెచ్‌సి, కమతమూరు యుపిహెచ్‌సిల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన సంజీవని ప్రాజెక్టు తీరును పరిశీలించారు. రోగుల పట్ల సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ప్రతి కేంద్రంలోను అన్ని రకాల వైద్య సేవలు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. అభ ఐడిని క్రియేట్ చేయాలన్నారు. అనంతరం అన్ని రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. లేబొరేటరీ, ఫార్మసీ, డెలివరీగదులను పరిశీలించారు. ప్రతి ఒపి రోగికి అభ ఐడి తప్పక ఇవ్వాలన్నారు. ప్రజలనుంచి సానుకూలత చాలా ముఖ్యం అని ప్రజలకు అందించే అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా నాణ్యతతో అందరికీ సమానంగా అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ దీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## డికెపల్లిలో వైకాపాకు షాక్!

**కుప్పం, మే 8 ప్రభాతవార్త:**



మున్సిపల్ పరిధి డికె పల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. వైకాపా సీనియర్ నేత, కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన టికె ప్రభాకర్‌తో సహా 28 కుటుంబాలు శుక్రవారం ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కుప్పంలో సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమకు నచ్చి తెదేపాలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ఏం జరిగిందో ప్రజలకు వివరించాలన్నారు. కోర్టులు, కేసులు పెట్టి తెదేపా నేతల్ని హింసించారన్నారు. కుప్పం అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు అన్ని విధాలా కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కడ సభ్యుడు రాజ్‌కుమార్,కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్లు వేలు, జిమ్‌దాము, సోమశేఖర్, నాయకులు గోపీనాథ్, డికెపల్లి మణి, నబీఉల్లా, బాబు, సత్యేంద్రశేఖర్, సోమశేఖర్,గణపతి, రెస్కో డైరెక్టర్ ఆర్ముగ ం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణ ం,స్థానిక నేతలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## డిసిసిబి ఛైర్మన్ ని కలిసిన టిడిపి నేతలు

**రామకుప్పం, మే 7 ప్రభాతవార్త:**



చిత్తూరు జిల్లా డిసిసిబి ఛైర్మన్ అ మాస రాజశేఖర్ రెడ్డిని రామకుప్పం టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా డిసిసిబి కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. రామకుప్పంలోని సింగల్ విండో అభివృద్ధికి సహకరించాలన్నారు. అదనపు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, పిఎసిఎస్ ఛైర్మన్ మహమ్మద్ రఫీ. రెస్కో సభ్యుడు మనోహర్, నేతలు గజేంద్ర,బాబు, నాగరాజు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**రామకుప్పం,మే 7 ప్రభాతవార్త:**



మండలంలో ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట మోహన్ హెచ్చరించారు. గురువారం రాత్రి మండలంలోని బైపరెడ్లపల్లి గ్రామంలో మహిళల భద్రత.. మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. యువత గంజాయి, సారాయి మత్తు పదార్థాలకు పాల్పడవద్దని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం

**–ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**

**శాంతిపురం, మే 8 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమైతాయని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు .శుక్రవారం శాంతిపురం మండలం బోయినపల్లి లో అండర్ డ్రైనేజ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయన పల్లి గ్రామానికి దాదాపుగా 80 లక్షలు డ్రైనేజీ పనుల కోసం మంజూర యిందన్నారు. అలాగే మండలంలో 32 కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని, కుప్పం అంటేనే ఆయనకు ఓ ఆనందం కలుగుతుంది అన్నారు .గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వల్ల సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఎల్ జయరామిరెడ్డి, కడ సభ్యులు సుగుణమ్మ, సింగల్ విండో ఛైర్మన్ గోపాల్, గిరిధర్, రాజేంద్ర ,మంజునాథ్, గోవిందరాజులు, నాగరాజు, రాజు, శివ, రెస్కో డైరెక్టర్ చలపతి, నాగరాజు ,రమేష్, పల్గుణ, కేశవులు , రామకృష్ణ, రవి, కుట్టితో పాటు పలువురు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్సీ స్థానిక నందిగం కళ్యాణ మండపంలో దేవరాజుల నాయుడు కుమార్తె నిశ్చితార్థానికి హాజరయ్యారు.

## క్వారీ లీజుల్లో 33శాతం కేటాయింపు హర్షణీయం

**– జిల్లా వడ్డెర సంక్షేమ సంఘ అధ్యక్షుడు రవీంద్రరాజు**

**చిత్తూరురూరల్, మే 8 ప్రభాతవార్త :**



వడ్డెర కులస్తులకు క్వారీ లీజులలో 33శాతం కేటాయింపు హర్షణీయమని జిల్లా వడ్డెర సంక్షేమ సంఘ అధ్యక్షులు రవీంద్రరాజు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వడ్డెర సంక్షేమ సంఘ అద్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట వడ్డెర కులస్తులు సంబరాలు జరుపుకొన్నారు. రవీంద్రరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్వారీ లీజుల కేటాయింపులో 33శాతాన్ని వడ్డెర కులస్తులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 92విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారాలోకేష్, రాష్ట్ర భూగర్భ గనులశాఖా మంత్రి కొల్లురవీంద్ర, రాష్ట్ర వడ్డెరసంక్షేమ సంఘ అధ్యక్షులు దేవెళ్ల మురళీకి రుణపడి వుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వడ్డెర కులస్తులు ఆర్థికంగా ఎదిగే వెసులుబాలు కలుగుతుందని, అలాగే వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న తమ చిరకాల వాంచను సైతం నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంక్షేమ సంఘ ప్రధానకార్యదర్శి గుర్రప్ప, ఉపాధ్యక్షులు రుద్రయ్య, చిత్తూరునగర యువత అధ్యక్షులు గుణ, మహిళావిభాగం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లావణ్య, కుసుమ, యువత నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి

**వి.కోట, మే 8 ప్రభాతవార్త:**



కౌమార దశలో బాలికలు రక్తహీనత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలతాదేవి సూచించారు. మండల పరిధిలోని పాముగానపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో శుక్రవారం కిషోరి వికాసం సమ్మర్ సెషన్ 3 కార్యక్రమంలో భాగంగా యుక్త వయసులో ఉన్న కిషోరి బాలికల లో రక్తహీనత లోపిస్తే కలిగే అనర్థాలు,వాటి నివారణ గురించి తెలియజేశారు.మండల పరిధిలో 15 18 సంవత్సరాలు వయసుగల కౌమార దశ బాలికలకు రక్తహీనత వల్ల కలిగే అనర్థాలు,నివారణ చర్యలను వివరించారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో రక్తపరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి ఐరన్ అధికంగా ఉండే సరైన ఆహార ఆలవాట్ల ద్వారా వీటినుండి బయటపడవచ్చు అని సూచించారు.వీటిపై అంగన్ వాడీలు,ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని అంగన్ వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,కౌమారదశ బాలికలు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం



వాకాడు, మే 8 ప్రభాతవార్త: వాకాడు మండలం గంగన్నపాళెం గ్రామంలో లోక కళ్యాణార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బాలిరెడ్డిపాళెం గ్రామం లోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వంజివాక రమణయ్య, రాధిక, సుబ్రహ్మణ్యం, సామ్రాజ్యం, శ్రీనివాసులు, ప్రసూన దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచనం, కంకణ ధారణ, వస్త్ర సమర్పణం, మాంగళ్య ధారణ, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాలు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాలైన సుమారు వంద కేజీల పుష్పాలతో కళ్యాణం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ పుష్పయాగం అరసి నరేష్ శర్మ, కోన సాయిబాబు, సతీష్ శర్మలు అత్యంత వైభవంగా జరిపించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగం, అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. కోటకు చెందిన శాంతి నృత్యాలయం చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, విద్వాన్ వరద వేంకట సుబ్రహ్మణ్య వినోద్ కుమార్ అన్నమాచార్య కీర్తనలు, అంకయ్య బృందం నాదస్వర కచేరి భక్తులను అలరింపచేశాయి. కార్యక్రమంలో పోలయ్య, సుబ్బయ్య, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాయుడుపేట, మే 8 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం 33/11కేవీ సబ్స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ ఎన్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంట, ఎల్ఐ సాగరం, బీడీ కాలనీ, భూపయ్య కాలనీ, అగ్రహారపేట, పిచ్చిరెడ్డితోపు, అమరా గార్డెన్, చంద్రమౌళి నగర్, పిచ్చిరెడ్డి తోపు, విజయ గణపతి టెంపుల్ ప్రాంతం, టీచర్స్ కాలనీ, బాలాజీ గార్డెన్, బాలాజీ గ్రీన్ సిటీ, గాంధీ మందిరం, జైహింద్ కాలనీ, గరిడి వీధి, కోళ్ల ఫారం, ఆవని హోమ్స్, శ్రీకాళహస్తి బైపాస్ రోడ్, హెచ్ పి పెట్రోల్ బంక్, రాజగోపాలపురం, శ్రీరామ్ నగర్, అశోక్ నగర్, విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనని తెలియజేశారు.

## టిడిపి నేతకు ఘన సన్మానం



వాకాడు, మే 8 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరుపతి జిల్లా పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు, తూపిలి చెరువు సంఘం అధ్యక్షులు తిరుమూరు శ్రీనివాసులురెడ్డికి నెల్లిపూడి సచివాలయంలోని శుక్రవారం నెల్లిపూడి పంచాయతీ ఇన్చార్జి కల్లూరు హరీష్ బాబు నాయుడు చేతుల మీదుగా పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఏవో వ్యవసాయ శాఖ దీప, బ్యారేజీ ఏఈ శ్రీనివాసులు, తిరుపతి జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి కుంచం దయాకర్, నెల్లూరు సుధాకర్ రెడ్డి, టిడిపి నేత మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు ఇంగిలాల వెంకటేశ్వర్లు, హరికృష్ణ రెడ్డి, నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు పలువురు ఆయనకు పూలమాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని ప్రజలతో పాటు రైతులందరూ నన్ను గుర్తించి సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. స్వర్ణముఖి బ్యారేజీ నందు ఉన్న రైతులందరికీ రెండు కార్లు పంట పండించే విధంగా తగినంత నీరును తీసుకురావడం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## వరి నాటు రైతులు యూరియా కార్డు తీసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి ఆర్మూర్ దాసు**



వాకాడు, మే 8 ప్రభాతవార్త: మండలంలోని వరి నాటు రైతులు అందరూ ఖరీఫ్ 2026కు గాను యూరియా కార్డు పొంది ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఆర్మూర్ దాసు సూచించారు. రైతులు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా యూరియా పంపిణీ కార్డులను పొంద వచ్చునన్నారు. ఖరీఫ్ 2025 ఇక్రాప్ ఆధారంగా కార్డుల పంపిణీ ఉంటుందన్నారు. ఒకవేళ రైతులు గత సంవత్సరం ఇక్రాప్ చేసుకోకపోయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్డులను ఇవ్వగలరని, అందువల్ల రైతులు అందరూ గమనించి కార్డు పొందాలన్నారు. అలాగే వ్యవసాయ పనిముట్లకు సంబంధించి మండలానికి 10.45లక్షల(పది లక్షలు) బడ్జెట్ కేటాయించినట్లు, ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టరు పనిముట్లు, స్ప్రేయర్లు రాయితీతో పొందవచ్చునన్నారు. దీనికి గాను ఆయా రైతు సేవా కేంద్రం వద్దగాని లేదా ఆన్లైన్లో హెచ్‌టిటిపి:// ఈసీడ్.ఏపి.జివోవి.ఇన్/ ఎఫ్ఎం/ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

## విచక్షణారహితంగా ఎరువులను వాడరాదు: కెవికె



వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: రైతులు విశక్షణారహితంగా ఎరువులను వాడరాదని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి బి.ప్రతాప్ తెలిపారు. పెరియవరం లోని కృషి విజ్ఞాన కేంద్రం నందు రైతులకు, మహిళ రైతులకు సమగ్ర ఎరువుల యాజమాన్యం మీద కృషి విజ్ఞాన కేంద్రం అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచక్షణ రహితంగా ఎరువులు వినియోగించడం వలన భూ సమతుల్యత దెబ్బ తిని పంట ఉత్పాదకత తగ్గిపోతుందని తెలిపారు. కేవలం రసాయన ఎరువుల ద్వారా పంట సాగుచేయడం వలన నెల ఆరోగ్యం దెబ్బ తింటుంది అని తెలిపారు.కావున రైతులు సమగ్రంగా సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు వినయోగించాలని తెలియచేసారు. అనంతరం శాస్రవేత్త డా. ఐ. రాజీవన మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు రైతులు తప్పనిసరిగా వాడాలి అని తెలిపారు. వరి సాగుకు ముందు జనుము, జీలుగ, పెసర పంట లను పచ్చి రొట్ట ఎరువులు గా సాగు చేయాలని, పెసర సాగు విధానం సాగు లో పాటించాలిసిన మెలుకువల గురుంచి తెలియ చేసారు. తడి, పొడి జీవన ఎరువులు వాటి వినియోగంలో తీసుకోవలిసిన జాగ్రత్తులు తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఉద్యాన పంటల సాగులో చేపట్టాలిసిన సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి, పాడి పశువులు, మేకలు, కోళ్ల పెంపకంలో మెలుకువలు, సమగ్ర పోషకాహర ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు పెసర విత్తనాలు పచ్చి రొట్ట ఎరువుగా సాగు కొరకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్రవేత్తలు రాజీవన, విజయ శ్రీ, తిరుపాల్, నాగార్జున రెడ్డి, టి.వి.యస్ సంస్థ ప్రతినిది రవి, కేశవులు పాల్గొన్నారు.

## జన గణపై అపోహపడాల్సిన అవసరం లేదు

వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: జనగణనపై ఎవరు అపోహ చందాలిసిన అవసరం లేదని తహసిల్దార్ పి. శిరీష తెలిపారు. మండలంలోని పాలకొండ సత్రం గ్రామంలో జరుగుతున్న జనగణనను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణనకు సిబ్బంది వచ్చినప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు. జనగణన ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. జన గణనకు వచ్చిన సిబ్బందికి సమాచారం ఇచ్చిందని వల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనగణనపై ఎవరు అపోహలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

## నాటి పాపం... నేడు ప్రజలకు శాపం

**-కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు -అర్జీలను ఎప్పటి లోపల పరిష్కరిస్తారో చెప్పండి! -అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ గరం గరం**



శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త: గత పాలకుల స్వార్థంతో నియోజక వర్గంలోని రైతులు నేడు తిప్పలు పడుతున్నారని, తమ సొంత భూముల రికార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శివ మెత్తారు. శుక్రవారం పంచాయతీరాజ్ అతిధి గృహంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు ప్రజల నుంచి అనూహ్యస్పందన వచ్చింది. కుప్పలు కుప్పలుగా సమస్యల అర్జీలు వచ్చాయి.వచ్చిన వారితో శాసనసభ్యుడు చిరునవ్వులో పలకరిస్తూ సమస్యను సావధానం వింటున్నారు.ఈ సందర్భంగా అధికారులను 'మేము అర్జీలు మీకు ఇస్తున్నామా? మీరు ఎన్ని రోజుల లోపల సమస్య పరిష్కరిస్తారో' రాతమూలకంగా ఇవ్వాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను బుట్టదాఖలు చేసే విధానాలకు స్వస్తి చెప్పండి. నేను ఓ ప్రత్యేక ఫారాన్ని తయారు చేసి జనం ఇచ్చిన అర్జీలకు సంబంధించి మీకు పంపుతున్నాను. మీరు వాటిని పరిశీలించి సమాధానం చెప్పాలి. పారదర్శకత పాలనలోజనం ఒక సమస్య కోసం జీవితాంతం తిరగటం మంచిది కాదని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదికలో వచ్చిన దరఖాస్తులన్నీ అధిక శాతం రెవెన్యూ సమస్యలే అన్నారు.గత వైకాపా పాలనలో పాలకుల స్వార్థంతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందన్నారు. పాలకుల స్వార్థంతో భూ రికార్డులను తారు మారు చేసి కోట్లు రూపాయలను తమ జేబులను నింపుకొని వ్యవస్థను అస్తవ్యస్తం చేసారన్నారు. వారి పాపాలు నేడు ప్రజలకు శాపాలుగా మారిందన్నారు. వైకాపా హయాంలో తమ స్వగ్రామం ఊరందూరు పరిసరాల్లోనే కోట్లు దోచుకున్నారన్నారు. వైకాపా హయాంలో జరిగిన రెవెన్యూ గందరగోళంతో నేడు సామాన్యులు తమ సొంత భూముల రికార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే దుస్థితి చోటు చేసుకుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సుబ్రమణ్యం, ఇతర శాఖల అధికారులు, పార్టీ నాయకులు జి.విజయకుమార్ నాయుడు,తొట్టంబేడు తహశీల్దార్ భారతి, రావిళ్ల మునిరాజానాయుడు, పేరం నాగరాజు నాయుడు,బత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిష్కరించిన కియా సిరోస్ 2026




తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త : చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై ఉన్న హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా షోరూంలో శుక్రవారం కియాసిరోస్ 2026 నూతన కారును ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాథరెడ్డి, డైరెక్టర్లు చెరకు నిరంజన్, సి. భారతి, సి.హోషిమారెడ్డి, సి.ఆశిష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సి.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ కియా సంస్థ విడుదల చేసిన సిరోస్ 2026 మోడల్ అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, విలాసవంతమైన సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందించబడిందని తెలిపారు. యువతతో పాటు కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఈ కారును తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.నూతన కియా సిరోస్‌లో 20 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు, సెకండ్ రో సీట్ రిక్లైన్ మరియు వెంటిలేషన్ సదుపాయం, డ్యూయల్ పేన్ పానోరమిక్ సన్‌రూఫ్, హర్మన్ కార్డన్ ప్రీమియం 8 స్పీకర్ల సౌండ్ సిస్టమ్, 30 అంగుళాల ట్రినిటీ పానోరమిక్ డిస్ప్లే, కనెక్టెడ్ కార్ నావిగేషన్ కాక్‌పిట్, స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్స్, ఆర్17 స్పోర్ట్స్ క్రిస్టల్ కట్ అలాయ్ వీల్స్ వంటి ప్రత్యేక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కారు ప్రారంభ ధర ఎక్స్‌షోరూం రూ. 8.39 లక్షలుగా నిర్ణయించగా, మొత్తం 9 రంగుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నూతన కస్టమర్లు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట...మూడవ రోజుకు చేరిన నిరసన



తిరుపతి కలెక్టరేట్, మే 8 ప్రభాతవార్త : పేద ప్రజల ఇంటి స్థలాల సమస్య పై మన ఆక్రందన రాజధాని లో ధ్వనించే టట్లు ఉద్యమం చేపట్టాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. సర్వే నెంబర్ 30లో ఇంటి స్థలాల కేటాయించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి మూడవ రోజు చేరింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న సమస్య పరిష్కారం చేయనందు వల్ల ఛలో అమరావతికి తరలి వెళ్లాలని పేద ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో పాదయాత్రలో లోకేష్ బాబు సర్వేనెంబర్ 30లో ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆహామీను గుర్తు చేసేటట్లు రాజధానిలో ఆయనను కలిసి విజ్ఞప్తి చేయాలని కోరారు. స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకుని వ్యాపారం చేయదలుచుకుంటే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పెద్ద పెద్ద పరిశ్రమ ఆధిపతులకు ఎకరా ఒక రూపాయికి ఇచ్చే ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలాలకి ఇవ్వడానికి మాత్రం వెనకడుగు వేయడం చాలా దారుణం అన్నారు. అంటే ఈ ప్రభుత్వం ఓట్లకు మాత్రమే పేదల ప్రజలను వాడుకొని, పరిపాలన మాత్రం కార్పొరేట్లకు అనుకూలంగా చేయడం చాలా దారుణం అన్నారు. దళితులకు న్యాయం చేసే ప్రభుత్వం మాది అని చెబుతున్న ప్రభుత్వం ఈ దళితులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఉదయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అందరూ ఈ ఉద్యమంలో పాల్గొని వీరికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తారని తెలిపారు. తారక రామనగర్ పేదల పోరాట కమిటీ నాయకులు ఈ సందర్భంగా వీరికి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు భాను, దాము,హరి కోటి పెంచలయ్య, బాల, ధనలక్ష్మి భువన, యశోదమ్మ,సుబ్బలక్ష్మి అమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్యగుంటగంగమ్మకు నగరపాలక సంస్థ సారే



తిరుపతి,మే 8ప్రభాతవార్త: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరుపతి నగరపాలకసంస్థ తరపున సారే తీసుకువచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా సాయంత్రం కార్యాలయం వద్దనుండి ఇన్‌ఛార్జి కమిషనర్ శారదాదేవి,అదనపు కమిషనర్ అమరయ్య, ఆర్ఓ సేతుమాధవ్, ఆరోగ్యఅధికారి డాక్టర్ యువఅన్వేశ్ ఇతర ఉద్యోగులు రంగులు వేసుకుని భక్తితో గంగమ్మకు సారే సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## వైభవంగా శ్రీ వీరభద్రుని కళ్యాణం

**-అందుబాటులో స్వామివారి కల్యాణ మండపం**



చిట్వేలి, మే 8 ప్రభాతవార్త: స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవారి కళ్యాణాన్ని ఆలయ పెద్దలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పెద్దల పట్టుదలతో,దాతల సహాయంతో నేటి అవసరాలకు తగ్గట్టు నిర్మించిన స్వామివారి కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో భాగంగా గురువారం ఉదయం మొదలుకొని శుక్రవారం రాత్రి వరకు పెద్ద ఎత్తున పూజలు, హోమాలు, క్రతువులు నిర్వహించారు. కళ్యాణం అనంతరం మధ్యాహ్నం మద్రాసు కు చెందిన గోపాల్ దాత సహకారంతో షడ్రుచులతో కూడిన భోజన కార్యక్రమాన్ని ఆలయ పెద్దలు భక్తులకు అందించారు. మంచి పనికి దైవ సంకల్పం తోడుగా నిలవడంతో కళ్యాణ మండపం నిర్మాణ కళ సాధ్యమైందని బెంగళూరు వాస్తవ్యులు పద్మరాజు రామచంద్రరాజు, ఆలయ ధర్మకర్త సుబ్బరాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల ఈ కళ ఈరోజుకు సాకారమైందన్నారు. కళ్యాణానికి కావలసిన అన్ని వస్తువులు, సువిశాలంగా ఉండే భోజనశాల, వధూవరులకు కావలసిన ప్రత్యేక గదులు తక్కువ అద్దెతో అందుబాటులో ఉన్నాయన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ ఇంటిలోని విశేష కార్యక్రమాలను నిర్వహించేందుకు తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ మహా యజ్ఞంలో ఆర్థికంగా సహకరించిన వారికి, నిర్మాణంలో ప్రత్యక్ష, పరోక్ష సేవలు అందించిన స్థానికులకు, స్థానికేతరలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో ఆలయాన్ని ఇంకనూ అభివృద్ధిపరిచేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పాత చిట్వేలి గ్రామస్తులు, యువత, మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## తెదేపాకి పాపాడి రాజగోపాల్ రాజీనామా

పెళ్లకూరు, మే 8 ప్రభాతవార్త : పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పాపాడి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని 1997 ఎంపిటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను, 2005లో మండల పరిషత్తు జిల్లా పరిషత్ ఎన్నికల్లోను క్రియాశీలకంగా పనిచేసే పార్టీని గెలిపించుకోవడంలో క్రియాశీలకంగా పని చేశానని ఇటీవల పార్టీలో జరుగుతున్న కొన్ని పరిణామాలు నన్ను తీవ్ర మనస్థాపానికి గురిచేసాయని దీంతో పార్టీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అధ్యక్షుడు చంద్రబాబుకు తన రాజీనామా లేఖను పంపుతున్నట్లు తెలిపారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## గుర్తు తెలియని వ్యక్తి మృతి!

దొరవారిసత్రం, మే 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని శుక్రవారం మావళ్ళపాడు డాబా వద్ద నేషనల్ హైవే రోడ్డు పక్కన సుమారు 45 సంవత్సరాలు వయసు గల వ్యక్తి మృతి చెందినట్లు రోడ్డు మీద పోతున్న వాహనదారులు గుర్తించి పోలీసు వారికి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ జీవి చౌదరి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వైభవంగా శ్రీ అంకమ్మ తల్లికి పొంగళ్ళు



నాయుడుపేట, మే 8 ప్రభాతవార్త: మండలంలోని చిగురుపాడు గ్రామంలో శుక్రవారం నాయుడుపేట వైస్ ఎంపీపీ నెలవల మమత, రవి దంపతుల ఆధ్వర్యంలో గ్రామ దేవత అంకమ్మ తల్లికి అత్యంత వైభవంగా పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శ్రీ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆయన వెంట ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్‌రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, సీనియర్ వైసీపీ నాయకులు కట్టా భవానీ శంకర్ రెడ్డి, నల్లూరు ప్రకాష్, షేక్ షబ్బీర్, గంధవల్లి సిద్దయ్య, జెట్టి వేణు యాదవ్, పలువురు నాయకులు శ్రీ అంకాలమ్మ తల్లికి పూజలు చేశారు.

## అలంకరణ చేపల...యూనిట్ ప్రారంభం



తడ,మే 8 ప్రభాతవార్త : గ్రీన్ క్లైమేట్ ఫండ్ ఏన్ హన్సింగ్ క్లైమేట్ రెసిలియన్స్ ఆఫ్ ఇండియాస్ కోస్టల్ కమ్యూనిటీస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తడ మండలం కాదలూరు, కారూరు గ్రామంలో తీర ప్రాంత ప్రజల ఆదాయ వృద్ధి, వాతావరణ మార్పులకు తట్టుకునే జీవనోపాదులను ప్రోత్సహించేందుకు నాలుగు అలంకార చేపల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేశారు చేపల పెంపకం యూనిట్లను ఏపీ బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్, సూళ్లూరుపేట డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ హారిక యూనిట్లను ప్రారంభించి చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిసిఎఎఫ్ఈసీఐసీసీ ప్రాజెక్ట్ ద్వారా తీర ప్రాంతాల ప్రజలకు సుస్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజారెడ్డి, ఎఫ్‌డిఓ మహిజ, జిసిఎఎఫ్ఈసీఐసీసీ ప్రాజెక్ట్ జిల్లా సమన్వయ సహచరుడు జస్వంత్, బాబు ఆక్వాటిక్ యజమాని చంద్రయ్య, సిసి చంద్రయ్య, వివో ఏ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం



పెళ్లకూరు, మే 8 ప్రభాతవార్త: తాల్వాయిపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నూతన విగ్రహాలను ప్రతిష్టించి కుంభాభిషేక మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ మహోత్సవంలో చివరి రోజు అయిన శుక్రవారం నాడు స్వామి అమ్మవార్ల వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్, పెళ్లకూరు మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : సిడిపిఓ

వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: కిషోర్ బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సిడిపిఓ శంషాబాద్ బేగం తెలిపారు. కిశోర వికాసం పై విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిషోర్ వికాసంలో భాగంగా బాలికలు బాలురకు ఆరోగ్యం పై పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు చెప్పారు. పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని చెప్పారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కోత

బాలాయపల్లి, మే 6 ప్రభాతవార్త: సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా శనివారం 9వ తేదీ ఉదయం 8.00 గంటలు నుండి మధ్యాహ్నం 1.00 గంటలు వరకు బాలాయపల్లి మండలం నందు విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఏఈ ఏడుకొండలు తెలిపారు. మండల పరిధి అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్స్ నందు మరమత్తులు, 11 కేవీ ట్రీ కటింగ్ కారణంగా విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది అన్నారు. వినియోగదారులందరూ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## కోడి పందేల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

పెళ్లకూరు, మే 8 ప్రభాతవార్త: మండలంలోని అనకవోలు గ్రామ శివారు ప్రాంతంలో కోడి పందాలు జరుగుతున్నట్లు ముందస్తు సమాచారంతో పెళ్లకూరు పోలీసులు మెరుపు దాడి చేయడంతో అక్కడ ఉన్న ముగ్గురు మనుషులను వారి వద్ద నుంచి 1300 రూపాయలను మూడు బైకులను మూడు సెల్ ఫోన్లు, మూడు కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి తెలిపారు.

## ఎటిఎంల వద్ద పటిష్ట భద్రత

**- బ్యాంకు అధికారులతో డిఎస్పీ వెంకటనారాయణ**



చిత్తూరు, మే 8 ప్రభాతవార్త: పలు ప్రాంతాల్లో ఎటిఎం యంత్రాలను వాహనాల సహాయంతో లాగి తరలించడం, ధ్వంసం చేసి నగదు దోచుకునే ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఎటిఎంల పరిసరాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పీ వెంకటనారాయణ అన్నారు. పోలీసు గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం డిఎస్పీ వెంకటనారాయణ బ్యాంకు మేనేజర్లు, అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఎటిఎం యంత్రాలను బలమైన బోల్టులు, కాంక్రీట్ పునాదితో నేలకు ధృడంగా అమర్చాలని, ప్రతి ఎటిఎం కేంద్రంలో నైట్ విజన్ సదుపాయం కలిగిన నాణ్యమైన సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కనీసం 90 రోజుల వీడియో బ్యాకప్ నిర్వహించాలన్నారు. అలాగే బర్గర్ అలారమ్‌లు, వెంబ్రేషన్ సెన్సార్లు, టాంపరింగ్ అలర్ట్ వ్యవస్థలు ఎప్పటికప్పుడు పనిచేసేలా తనిఖీలు నిర్వహించాలన్నారు. అలాగే రాత్రి సమయాల్లో ఎటిఎం కేంద్రాల లోపన, బయట తగిన వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జనసంచారం తక్కువగా వున్న ప్రదేశాలు, భద్రతాపరంగా సున్నితమైన ప్రాంతాల్లో వున్న ఎంటిఎం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రజల రాకపోకలు ఎక్కువగా వుంటే సురక్షిత ప్రాంతాలకు మార్చాలని డిఎస్పీ సూచించారు. అలాగే ప్రతి ఎటిఎం కేంద్రంలో భద్రతా సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఇన్స్‌పెక్టర్, డిఎస్పీ, చిత్తూరు కమాండ్ కంట్రోల్ రూమ్, డయల్-112 అత్యవసర నెంబర్లను ప్రతి బ్యాంకు, ఎటిఎం కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికతయ్య, తాలుకా ఎస్ఐ అశోక్‌కుమార్, వివిధ బ్యాంకుల నుండి మేనేజర్లు, భద్రతా ప్రతినిధులు పాల్గొన్నారు.




శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి జిల్లా ఎస్పీల సమావే:లో పాల్గొన్న తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు

ప్రభాతవార్త, తిరుపతి

# రూ.1.20 కోట్లతో 48 జల సంరక్షణ పనులు

తిరుపతి కలెక్టరేట్, మే 8 ప్రభాతవార్త :

**-నీటి సంరక్షణ పనులతో మండలంలోని 3262 ఎకరాలకు సాగునీటి లబ్ధి**







ఎండలతో ఎండిపోయిన నేలపై వర్షపు చినుకులు పడితే ఎలా జీవం మేల్కొంటుందో.. ఇప్పుడు జల ధార-జల హారతి పనులతో తిరుపతి జిల్లా గ్రామాల్లో అదే దృశ్యం కనిపిస్తోంది. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగుతున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్‌కు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి.రామచంద్రాపురం మండలంలో జల ధార - జల హారతి కార్యక్రమం క్రింద 1 కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 48 పనులకు పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 39 ఫీడర్ కాలువల పునరుద్ధరణ, 4 చెక్ డ్యాం లలో పూడికతీత పనులు, 4 కందిత కందకాల నిర్మాణం ఒక నీటి కుంటలో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా మండలంలోని 3262 ఎకరాలకు లబ్ధి కలగనుంది. రామచంద్రాపురం మండలంలోని కొత్తవేపకుప్పం గ్రామ పంచాయితీలో 60 మంది ఉపాధి హామీ వేతన దారులతో 1400 మీటర్ల పొడవు, 5.0 మీటర్ల వెడల్పు గల బుగ్గల కోన కాలువ పూడికతీత పనులను రూ. 5,87,519/ అంచనా విలువతో చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో కురిసే వర్షపు నీరు ఈ కాలువద్వారా రాయలచెరువుకు వెళ్తుంది. ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా కొత్త వేపకుప్పం పంచాయతీతో పాటు నెత్తకుప్పం, పుల్లమనాయుడు కండ్రిగ ప్రాంతాలలోని రైతుల భూములకు సాగు నీరు అందనుంది. తద్వారా ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మామిడి చెరుకు, వరి పంటలకు నీరు సమృద్ధిగా చేకూరుతుంది. సుబ్రహ్మణ్యం రెడ్డి, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారుడు.. మాట్లాడుతూ జల ధార జల హారతి పథకం క్రింద తమ గ్రామంలో బుగ్గలకోన కాలువ పనులను చేస్తున్నామన్నారు. విద్యాసాగర్ భూమి నుండి పురుషోత్తం భూమి వరకు ఈ కాలువ పని కొనసాగి రాయలచెరువులోకి ఈ నీరు చేరుతుందన్నారు. ఈ చెరువు క్రింద 400 ఎకరాల భూములకు సాగు నీరు, 18 బోర్లు, 8 బావులలో భూగర్భ జలాలు పెరిగి వ్యసాయానికి మేలు కలుగుతుందన్నారు. ఈ పని చేపట్టడం వలన రైతులందరికీ మేలు జరగడంతో పాటు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా తమకు ఉపాధి కల్పించే పనులు కల్పిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు.
యశోద, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారురాలు.. మాట్లాడుతూ ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా రైతుల బోర్లు, బావులలో నీటి మట్టాలు పెరిగి వ్యవసాయం చేసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్రెలు, మేకలు లాంటి జీవాలకు త్రాగు నీటి కొరత కూడా తీరుతుందన్నారు. ఈ పని ద్వారా తమకు రోజుకు రూ.307/ వరకు వేతనం లభిస్తోందని ఆమె తెలిపారు. వేసవి కాలంలో బయట ప్రాంతాలకు వలస వెళ్ళకుండా ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమి ఒడిలో దాచే జల ధార - జల హారతి పనులు గ్రామీణ జీవితాలకు కొత్త ఆశలను నింపుతున్నాయి. పూడికతీతతో మళ్లీ పరవళ్లు తొక్కే కాలువలు, నిండుకుండలా మారే చెరువులు రైతు పొలాలకు జీవధారగా మారుతున్నాయి. ఉపాధితో గ్రామాలకు చిరునవ్వులు చేకూరుతుండగా, పెరుగుతున్న భూగర్భ జలాలు భవిష్యత్ తరాలకు భరోసానిస్తున్నాయి.

# తిరుపతి డివిజన్

## ఇంటి దొంగతనంలో నిందితుడు అరెస్ట్

**రూ.18.50 లక్షల ఆభరణాలు స్వాధీనం**

తిరుపతి,మే 8ప్రభాతవార్త:



ఇంటి తాళాలు వేసిన సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో నగదు ,బంగారు ఆభరణాలను తిరుపతి క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం అదనపు ఎస్పీ (క్రైమ్స్) వివరాలు వెల్లడించారు. నిందితుడు నెహ్రూ నగర్ తిరుపతికి చెందిన ఉల్కేష్, (27)ను గుర్తించారు. నిందితుడు గత కొంతకాలంగా విలాసాలకు బానిసై, తిరుపతి నగర పరిసర ప్రాంతాల్లో ఇంటి యజమానులు బయటకు వెళ్లిన సమయాలను గమనించి, తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు 2024 సంవత్సరంలో తిరుపతి నగర పరిధిలో మొత్తం ఆరు చోరీ కేసులకు పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి మొత్తం 18,50 లక్షల రూపాయల విలువ గల నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అభినందించారు. అదనపు ఎస్పీ (క్రైమ్స్) పర్యవేక్షణలో సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది సమన్వయంతో వేగంగా దర్యాప్తు నిర్వహించి కేసును విజయవంతంగా ఛేదించారు.

## కిషోర వికాసం - రక్తహీనతపై అవగాహన

వడమాలపేట, మే 8 ప్రభాతవార్త:



బాలికలకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమం వడమాలపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ కృష్ణమంజరి, వడమాలపేట మండల మెడికల్ ఆఫీసర్ వెన్నెల సాహితి జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహన, అనీమియాపై అవగాహన కల్పిస్తూ సమాజంలో డేటా ప్రకారం 50 శాతం మంది ఆడ పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాంజలి మాట్లాడుతూ బడుల్లో, కాలేజీలల్లో ప్రతి రోజు సరఫరా చేసే కోడిగుడ్డు, రాగి జావ, వేరుశనగ చెక్కిలు, కిషోర బాలికలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డిల్లీబాబు, లెక్చరర్లు శ్రీనివాసులు, మోహన్, రవి, ఆరోగ్య సిబ్బంది మంజుల, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, అంగన్‌వాడీ టీచర్లు గంగులమ్మ, శైలజ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తాగునీరు సమస్యపై అధికారులు చర్యల తీసుకోవాలి: యంపిపి

నింద్ర,మే 8 ప్రభాతవార్త :



మండలంలోని గ్రామాలలో తాగునీరు సమస్యలు రాకుండ అధికారులు చర్యలు తీసుకోవాలని మండల యంపిపి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం యంపిపి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం వుండడం చేత కొన్ని గ్రామాలలో తాగునీరు సమస్య వచ్చినట్లుయితే అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ యంపిపి దుర్గాదేవి, యంపిటిసిలు విజ్ఞేష్, విజయ, శభరాము, యంపిడిఓ శివప్రసాద్‌వర్మ, పిఆర్ డిఇ వీరభద్రం, మండల అధికారులు వెలుగు ఎపియం హరిక్రిష్ణరెడ్డి, ఉపాధి ఎపిఓ చంద్రశేఖర్, మండల విద్యాశాఖాధికారి వసుమతి, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసం పెంపొందించడానికి కిషోర వికాసం

సత్యవేడు, మే 8 ప్రభాతవార్త:



బాలికల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడానికి ప్రభుత్వం కిషోర వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు సత్యవేడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి తెలిపారు. శుక్ర వారం సత్యవేడు పట్టణం లోని దలవాయి అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో కిషోర వికాసంపై కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఇందులో భాగంగానే మే 1 నుంచి 11 తేదీ వరకు కిషోర వికాసంపై ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమాలు జరుగుతుందన్నారు. కౌమార దశలో బాలికలు రక్తహీనతకు గురి కాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీని వల్ల ఆరోగ్యం కూడా కాపాడు కోవచ్చన్నారు. ప్రస్తుతం మహిళలపై లైంగిక దాడులు, వేధింపులు అధికమ వుతున్న నేపథ్యంలో మానసిక స్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఇందు కోసం బాలికలు ఉన్నత చదువులు చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆరోగ్యం, పోషకాహారం, రుతు పరిశుభ్రత, పోస్కో యాక్ట్, బాల్య వివాహాలు, డ్రగ్స్, స్కిల్స్, సైబర్ నేరాలు తదితర అంశాలపై సూపర్‌వైజర్ చెంచులక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్టు కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్స్ అనురాధ, భాగ్యలక్ష్మి, కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

## ముమ్మూర్తుల దివ్యదర్శనం.. వేయి జన్మల పుణ్యఫలం

చంద్రగిరి, మే 18 ప్రభాతవార్త:



త్రేతా యుగంలో సత్యవ్రతుడుగా, ద్వాపర యుగంలో ధర్మరక్షకుడుగా, కలియుగంలో భక్తుల పాపహరుడుగా మూడు యుగాలలో మూడు అవతారాలలోని స్వామి వారి దివ్య దర్శన భాగ్యం శనివారం భక్తులకు లభించనున్నది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో మూడవ రోజున శ్రీసీతారామలక్ష్మణ సమేత హనుమంతుడు, శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు మధ్యాహ్నం స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవ, తదుపరి వీధి ఉత్సవంలో భక్తులను అనుగ్రహించనున్నారు. మొదటి సారి ముమ్మూర్తులు ఒకే రోజున మూడు సేవలలో భక్తులకు దర్శనమివ్వడం అరుదుగా జరుగనున్నది. వేయి జన్మల పుణ్యఫలం దేవదేవుడు మూడు అవతారాల దివ్యదర్శన భాగ్యంతో భక్తుల జన్మతరింపజేయనున్నారు. భక్తులు ఆ రెండు యుగాలలో స్వామి వారి ఆశీస్సులను కలియుగంలో పొందగలిగే భవ్యమైన తరుణం భక్తులు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆశీస్సులు పొందగలరని ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి ఆ మేరకు సౌకర్యాలను కల్పిస్తున్నారు.

## బాలికల వికాసంపై అవగాహన సమావేశం

విజయపురం, మే 8 ప్రభాతవార్త:



కిషోర బాల బాలికల వికాసంపై అవగాహన సమావేశం శుక్రవారం విజయపురం సచివాలయంలో నగరి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వ హిం చారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి మధుర మాట్లాడుతూ కిషోర బాల బాలికలు రక్తహీనతను అధికమించడానికి ఆరో గ్య సంరక్షణకు తీసుకోవలసిన సల హాలను, సూచనలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ లక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సీహెచ్‌వో భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎం పి.శాంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.విజయ, సి.హైమావతి, డి.వనిత, విక్టరీ, ఆశ వర్కర్లు శివ, జయమని, సచివలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కాళీ ముత్తు, పలువురు కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత...ఆటో డ్రైవర్ అరెస్టు

వడమాలపేట, మే 8 ప్రభాతవార్త:

వడమాలపేట మండలం అప్పలాయగుంట రోడ్డులోని టీటీడీ ఆర్చీ సమీపంలో గురువారం రాత్రి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పుత్తూరు సివిల్ సప్లయ్ అధికారి హరికృష్ణ పట్టుకున్నారు. ఆటో డ్రైవర్ డి.నారాయణ(40)ను అదుపులోకి తీసుకుని విచారించగా శ్రీకాళహస్తి మండలం భాస్కర్‌పేటకు చెందిన ఏ.సురేష్ సూచనల మేరకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన 18 బ్యాగుల్లోని 800 కేజీల బియ్యాన్ని ఆటోతో సహా వడమాలపేట పోలీసులకు అప్పగించారు. దీని విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని లెక్కగట్టారు. ఈ మేరకు పోలీసులు ఆటో డ్రైవర్ నారాయణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు యూరియా పంపిణీ ప్రారంభించిన చైర్మన్

వరదయ్యపాలెం, మే 8 ప్రభాతవార్త:





వరదయ్యపాలెం మండలంలోని కడూరు పిఏసి ఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చైర్మన్ ఆణిముత్యం నంద కిషోర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నకు అండగా కడూరు పిఏసిఎస్ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు భారీ ఊరట ఇచ్చిందన్నారు. ఎరువుల కొరత లేకుండా, దళారుల దోపిడీకి చెక్ పెడుతూ వరదయ్యపాలెం మండలం, కడూరు పిఏసి ఎస్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ ప్రారంభించామని తెలిపారు. రైతులు అగ్రికల్చర్ ఆఫీస్‌లో కార్డు నమోదు చేసుకుంటే తొలి విడతలో ఎకరాకు 1 యూరియా బస్తా కేవలం 270 రూపాయలకే అందజేస్తామన్నారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది అన్న లక్ష్యంతో రైతులకు సకాలంలో ఎరువులు అందించే చర్యలు చేపట్టామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు పిఏసిఎస్ ఎల్లప్పుడూ రైతు పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులు అధికారిక కేంద్రాల నుంచే ఎరువులు పొందాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

## కిషోర బాల బాలికల వికాసంపై అవగాహన

కేవీబీ పురం, మే 8 ప్రభాతవార్త:



కిషోర బాల బాలికల వికాసంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం కేవీబీ పురం మండలంలోని కోవనూరు గ్రామాల్లో ఐసీడీఎస్ సీడీపీవో సౌభాగ్యమ్మ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ కె.రాజేశ్వరి, బి.కల్పలతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోర బాలికల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసవి సెలవుల్లో కిషోర వికాసం కార్యక్రమా న్ని మే 1 నుంచి జూన్ 9వ తేదీ వరకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రామ స్థాయిలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. ఆర్థిక సాధికారత, బాల్య వివాహం, పోషకాహారం, పరిశుభ్రత, జీవన నైపుణ్యాలు, పరిశుభ్రత, రక్తహీనత తదితర అంశాలపై దశలవారిగా శిక్షణ కార్యక్రమాలు ఒక్కో అంశంపై తెలియజేశారు. కిషోర బాల బాలికలు రక్తహీనతను అధికమించడానికి ఆరోగ్య సంరక్షణకు తీసుకోవలసిన సలహాలను, సూచనలను వివరించారు.కార్యక్రమంలో గవాస్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు సుగుణ, ఈశ్వరమ్మ, కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళను కాపాడిన పోలీసులు

రేణిగుంట, మే 8 ప్రభాతవార్త:



మతిస్థిమితం లేని మహిళను రేణిగుంట అర్బన్ పోలీసులు శుక్రవారం తిరుచానూరు శక్తి సదన్ కు అప్పగించారు. వివరాల్లోకి వెళితే రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విమానాశ్రయ సమీపాన సుమారు 40 సంవత్సరాల మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండగా రేణిగుంట అర్బన్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారించారు. పేరు చంద్రకళ అని తెలిపింది. ఊరు, కుటుంబ సభ్యుల వివరాలు తెలుపలేక పోయింది. తెలుగు హిందీ భాషల్లో మతిస్థిమితం లేని వారు మాట్లాడినట్లు మాట్లాడింది. ఆమె మానసిక స్థితి సరిగ్గా లేదని భావించిన పోలీసులు తిరుచానూరు లోని మహిళా సదన్ నందు అప్పగించారు. ఫోటోలో కనిపిస్తున్న మహిళ ను గుర్తించిన వారు రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని రేణిగుంట సీఐ జయచంద్ర తెలిపారు.

## కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండండి.!

రామచంద్రాపురం, మే 8 ప్రభాతవార్త:



కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కడప జోనల్ అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాం డర్ సూచించారు. శుక్రవారం కమ్మపల్లి పిహెచ్‌సి పరిధిలోని కమ్మపల్లి గ్రామంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులను నిర్మూలించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామాలలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని వంద శాతం నిర్వహించాలన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.మోహన్‌బాబు, ఎంపిహెచ్ఈఓలు నిత్యపూజర్మయ, రమేష్‌బాబు, పర్యవేక్షకులు సుబ్రమణ్యం, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరైన పోషకాహారం - రక్తహీనతకు దూరం

పులిచెర్ల, మే 8 ప్రభాతవార్త:



యుక్తవయస్సులో ఉన్న బాలురు, బాలికలలో రక్తంలో హీమోగ్లోబిన్ తగ్గిపోవడాన్ని రక్తహీనత అంటారని, సరైన పోషకాహారం లేకపోవడం వల్ల ఇది ఎక్కువగా కనిపిస్తుందని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డంవారిపల్లె పంచాయతీ పాపిరెడ్డిగారి పల్లె గ్రామ సచివాలయంలో ఐసిడియస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనత గలవారిలో పాలిపోయిన చర్మం, కళ్ల లోపలి భాగం తెల్లగా కనిపించడం, ఆకలి తగ్గడం, అధిక అలసట, బలహీనత, చురుకుగా లేకపోవడం, చదువులో ఏకాగ్రత తగ్గడం, చేతులు, కాళ్ల చల్లగా ఉండడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని ద్వార వారిలో ఎదుగుదల తగ్గి శారీరక, మానసిక అభివృద్ధిలో వెనుకబడతారని, రోగనిరోధక శక్తి తగ్గుతుందని, బాలికలలో భవిష్యత్తులో గర్భధారణ సమయంలో ప్రమాదాలు పెరగే ఆస్కారముందని తెలిపారు. అందువల్ల యుక్తవయస్సులో ఉన్న బాలురు, బాలికలు పోషకాహారం తీసుకోవాలని, ఇనుము అధికంగా ఉండే స్థానికంగా లభించే పండ్లు,ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, ఖర్జూరాలు, బెల్లంతో చేసిన వేరుశనగ చిక్కీలు, గుడ్డు, పాలు, మాంసం, చేపలు మొదలైనవి తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. విటమిన్ ఖిసిఖి అధికంగా ఉండే పుల్లని పండ్లు తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ బాగా సంగ్రహించబడునని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల ద్వారా వారానికి ఒకసారి అందించే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని, ఆరు నెలలకు ఒకసారి నులి పురుగుల నివారణ మాత్రలు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు తరచుగా సబ్బుతో శుభ్రపరచుకోవాలని, మరుగుదొడ్లు ఉపయోగించాలని, పరిశుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, ఐసిడియస్ సూపర్‌వైజర్లు సుహాసిని, విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రమీల, పురుషోత్తం, ఆరోగ్య కార్యకర్త జరీనా, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి షాహీన్ తాజ్, అంగన్వాడీ టీచర్లు, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు పంపిణీ



తొట్టంబేడు, మే 8 ప్రభాతవార్త:

తొట్టంబేడు మండలంలో వ్యవసాయ పనిముట్లను రైతులకు 50 నుండి 80 శాతం సబ్సిడీతో అందిస్తున్నామని మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజనాయుడు శుక్రవారం పత్రికల వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిముట్లు సన్న కారు రైతులకు ఎస్సీ ఎస్టీ మహిళలకు ఎక్కువ సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన వివరాలను మండల వ్యవసాయాధికారి సురేందర్ రెడ్డి సంప్రదించాలని కోరారు వివరాలకు 88979 63645 ఈ నెంబర్కు చరవాణి ద్వారా తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

# రుయా ఆసుపత్రిలో ప్రపంచ థలసీమియా దినోత్సవం




తిరుపతి హెల్త్, మే 8 ప్రభాతవార్త:

ఎస్‌వి వైద్య కళాశాల రుయా ఆస్పత్రి చిన్నపిల్లల విభాగం నందు థలసీమియా దినోత్సవం అవగాహన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి డీఎంహెచ్‌వో కార్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బాలకృష్ణ నాయక్ మార్గదర్శకత్వంలో నిర్వహించగా, నిపుణులు డాక్టర్ రఘురామ్ సీపీ తల్లిదండ్రులకు థలసీమియా, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భవిష్యత్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, థలసీమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, డీఈఐసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పరిధిలో ప్రస్తుతం 68 మంది థలసీమియా బాధిత చిన్నారులు నమోదు అయి ఉన్నారని తెలిపారు. వీరిలో ఇప్పటికే 11 మంది చిన్నారులకు నెట్‌వర్క్ హాస్పిటల్స్ సహకారంతో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ప్రపంచ థలసీమియా దినోత్సవం సందర్భంగా నేడు 5 మంది చిన్నారులకు బీఎంటీ చికిత్స కోసం అవసరమైన హెచ్‌ఎల్‌ఏ మ్యాచింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఇంకా 5 మంది చిన్నారులు బీఎంటీ చికిత్స కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సేవ సంస్థ పూర్తి సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.మనోహర్, మెడికల్ సూపరింటెండెంట్, ఎస్వీఆర్ఆర్‌జీజీహెచ్ మాట్లాడుతూ థలసీమియా వంటి జన్యుపరమైన వ్యాధులపై సమాజంలో అవగాహన పెరగడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమయానికి గుర్తింపు, సరైన చికిత్స మరియు బీఎంటీ ద్వారా పిల్లలకు నూతన జీవితం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్, బాలల వైద్య విభాగ ఇన్‌చార్జ్ హెచ్‌వోడీ డాక్టర్ అంజనా కుమార్, పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాణి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తిరుపతి అధ్యక్షులు డాక్టర్ సతీష్ బిల్లా, డీఈఐసీ పీడియాట్రిషన్ డాక్టర్ ప్రదీప్, బాలల వైద్య విభాగ సిబ్బంది, డీఈఐసీ సిబ్బంది తదుతరులు పాల్గొన్నారు.

# శశి విద్యాసంస్థల ప్రతిష్టను దెబ్బతీసేందుకే అసత్య ఆరోపణలు: డైరెక్టర్ కిరణ్

**తిరుపతి విద్య మే 8 ప్రభాత వార్త** శశి విద్యాసంస్థల యాజమాన్యంపై మంగరాణి అనే మహిళ చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమని, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేందుకే ఆమె అవాస్తవాలు ప్రచారం చేస్తోందని విద్యాసంస్థల డైరెక్టర్ కిరణ్ మండిపడ్డారు. మంగరాణిని 2025 ఏప్రిల్ 11న వరదరాజు నగర్ శాఖలో ప్రధానాచార్యులుగా, పదో తరగతి సామాజిక శాస్త్ర బోధకురాలిగా నియమించామని, అయితే ఆమె విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం వల్ల పాఠ్యాంశాల బోధన వెనుకబడిందని ఆయన తెలిపారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు అందడం, ఆమెకు పరిపాలనలో అనుభవం లేకపోవడం వల్ల ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆమెను డిసెంబర్ 15 నుంచి తలపల్లి శాఖకు బదిలీ చేశామని వివరించారు. బదిలీ ఉత్తర్వులు వెలువడిన తర్వాత డిసెంబర్ 13న ఆమె నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం రావడంతో, మానవతా దృక్పథంతో తామే ఆమెను ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించామని, అయితే ఆమె ఎలాంటి మాత్రలు తీసుకోలేదని వైద్యులే ధృవీకరించి సాయంత్రానికి ఇంటికి పంపించారని గుర్తుచేశారు. తాము ఆమెను ఉద్యోగం నుంచి తొలగించలేదని, కేవలం వేరొక శాఖకు వెళ్లమని మాత్రమే సూచించామని, ప్రయాణ సౌకర్యం కోసం పాఠశాల బస్సును కూడా కేటాయించామని స్పష్టం చేశారు. జనవరి 3వ తేదీన మంగరాణి భర్త గోపి, కుమారుడు యశ్వంత్ పాఠశాల ఆవరణలోకి అక్రమంగా ప్రవేశించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను అసభ్య పదజాలంతో దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేశారని, దీనికి సంబంధించిన దృశ్య ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డైరెక్టర్ ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల విచారణకు తాము హాజరైనా, ఫిర్యాదు చేసిన మంగరాణి మాత్రం అక్కడకు రాకుండా తప్పించుకుందని విమర్శించారు. కులంపేరుతోదూషించామన్నఆమె ఆరోపణలను కిరణ్ తీవ్రంగా ఖండిస్తూ, ఉద్యోగంలో చేరినప్పుడు ఆమె స్వయంగా నింపిన దరఖాస్తు పత్రం ప్రకారం ఆమె కులం ఓసి కాపు అని ఉందని, అలాంటప్పుడు కులం పేరుతో అవమానించామన్న మాటల్లో వాస్తవం లేదని అన్నారు. ఆమెకు రావాల్సిన వేతనాన్ని ప్రతి నెలా బ్యాంకు ఖాతా ద్వారా సక్రమంగా చెల్లించామని, ఎలాంటిబకాయిలులేవనిస్పష్టంచేశారు. కేవలం తమ సంస్థను మానసిక వేదనకు గురిచేసేలా వ్యవహరిస్తున్న ఆమెపై చట్టపరంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఏపీ పీజీ సెట్ 2026 ప్రారంభం

ప్రశ్నాపత్రం కోడ్ ను విడుదల చేసిన ఎస్వీయూ వీసీ నర్సింగరావు



**తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పిజి కోర్సులో ప్రవేశానికి చేపట్టిన ఏపీ పీజీ సెట్ 2026 పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోనే 23 కేంద్రాల్లో 19 వేల మందికి పైగా పరీక్షలు రాయనున్నారు. ఈనెల 8 నుంచి 11వ తేదీ దాకా ఈ పరీక్షలు కొనసాగుతాయి. ఇందుకు సంబంధించిన ప్రశ్నాపత్రం కోడ్‌ను ఎస్వియు విసి ప్రొఫెసర్ నర్సింగరావు శుక్రవారం విడుదల చేశారు. ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు. ఏపీ పీజీ సెట్ 2026 లో భాగంగా తొలి రోజు శుక్రవారం మధ్యాహ్నం 4 నుంచి 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు 397 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 319 మంది హాజరయ్యారు. 78 మంది గైరా హాజరయ్యారు. తొలి రోజు నిర్వహించిన ఏపీపీజీ సెట్ 2026 సైకాలజీ పరీక్షలకు 80 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీపీజీసెట్ 2026 కన్వీనర్ ప్రొఫెసర్ పద్మావతి, కోకన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు పాల్గొన్నారు.

## ఈసెట్2026లో శ్రీ గగన విద్యార్థుల సత్తా

6రాష్ట్ర స్థాయిలో మెరిసిన ర్యాంకులు



**తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్2026 ఫలితాల్లో శ్రీ గగన విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో సంస్థ విద్యార్థులు మెరుగైన మార్కులు, ఆకట్టుకునే ర్యాంకులు సాధించి తమ సత్తా చాటుకున్నారు. కంప్యూటర్ విభాగంలో రాపోలు రాజ్యలక్ష్మి ్మ 127 మార్కులతో రాష్ట్రంలో 314వ ర్యాంకు సాధించగా, షేక్ ఇషాక్ 101 మార్కులతో 1313వ ర్యాంకు దక్కించుకున్నారు. విద్యుత్ విభాగంలో వై. అష్రఫ్ 86 మార్కులతో 194వ ర్యాంకు, వి. హరిహర సాయి రామ్ 82 మార్కులతో 274వ ర్యాంకు, మెరుగు ఢిల్లీ బాబు 71 మార్కులతో 744వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. యంత్ర విభాగంలో రాజా మైఖేల్ రెహాన్ డెవిన్స్ 341వ ర్యాంకు, కురువ సిద్ధ లింగేశ్వర 552వ ర్యాంకు, ఎం. ధన్విన్ రెడ్డి 597వ ర్యాంకు, వెల్లూరు రెడ్డి సంతోష్ 865వ ర్యాంకు సాధించి సంస్థకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రతినిధులు కరుణామూర్తి మాట్లాడుతూ ఈసెట్2026 ఫలితాల్లో శ్రీ గగన విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. రాష్ట్ర స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధిస్తూ తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. కంప్యూటర్, విద్యుత్, యంత్ర విభాగాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల కృషి అధ్యాపకుల పట్టుదలతల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. సాంకేతిక విద్యలో ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఈ ఫలితాలు విద్యార్థులకు మరింత ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం ఘనంగా అభినందించింది.

## ఆర్ఏఆర్ఎస్‌కు నూతన ఏడీఆర్‌గా చంద్రిక



**తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త:** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నూతన సహ పరిశోధన సంచాలకులుగా (ఏడీఆర్) డా. వి. చంద్రిక శుక్రవారం ఉదయం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరిశోధన స్థానం అధికారులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకు ముందు సహ పరిశోధన సంచాలకులుగా విధులు నిర్వహించిన డా. వి. సుమతి పదోన్నతిపై గుంటూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులుగా (డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్) నియమితులై బాధ్యతలు చేపట్టారు. వారి సేవలను ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. డా. వి. చంద్రిక ఇప్పటివరకు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో సేద్య విభాగాధిపతిగా సేవలందించారు. వ్యవసాయ పరిశోధనలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ, పంటల అభివృద్ధి అంశాలలో ఆమెకు విశేష అనుభవం ఉందని అధికారులు తెలిపారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా రైతులకు మరింత ఉపయోగకరమైన పరిశోధనలు చేపట్టి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని డా. చంద్రిక పేర్కొన్నారు.

## ఎమరాల్డ్స్‌లో ఘనంగా ముగిసిన ఈఫీట్ 2026



**తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త:** స్థానిక ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ఈఫీట్ 2026 పేరిట నిర్వహించిన వినూత్న కార్యక్రమం ఘనంగా ముగిసింది. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులను ఎనిమిది బృందాలుగా విభజించి విద్యా, సాంస్కృతిక, క్రీడలకు సంబంధించిన 16 రకాల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పోటీ భావన, సృజనాత్మకత పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న బ్లాక్ ఈగల్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కూడా కళాశాల యాజమాన్యం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు మునిరత్నం, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలోపార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ



**తిరుమల, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలేశుని శుక్రవారం ఉదయం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ దర్శించుకుంది. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు...జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు



తిరుపతి, మే 8 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో రోడ్డుప్రమాదాలు పూర్తిగా నివారించడానికి పోలీసులు రాత్రివేళ వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఆగి మొఖం కడుక్కోని వెళ్ళండి అని కోరుతూ వాహనాల డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని జాతీయ రహదారులపై డ్రైవర్లు, ప్రయాణికులకు అప్రమత్తత సూచనలు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ రహదారులపై పోలీసులు ప్రత్యేకంగాఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రివేళలలో ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్లు ,ఇతర వాహనదారులను ఆపి, వారి అప్రమత్తతను పరిశీలించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా

**రేణిగుంట, మే 8 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రధాన అజెండాగా విధులు నిర్వహిస్తానని రేణిగుంట తహసిల్దార్ శ్యాంప్రసాద్ అన్నారు. నూతనంగా ఉద్యోగ బాధ్య తలు చేపట్టిన తహసిల్దార్ శ్యాంప్రసాద్ ను మండల టిడిపి నేతలుఘనంగా సత్కరించారు. ఆయనకు పుష్పగుచ్ఛం సమర్పించి శాలువలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంకొందరు భూ సమస్యలు, మరికొందరు సర్వే సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్నారని తహసి ల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నిబంధన మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా మన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ఎజెండాగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. సత్కరిం చని వారిలో మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు ఉదయ్ కుమార్‌రెడ్డి, టిడిపినేతలు కొరియర్ రవి, మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, రమేష్ మండల నేతలు ఉన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతున్న చంద్రబాబు



**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త :** గత 23 నెలల పాలనా కాలంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలోనూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలను నమోదు చేసిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. మొదటగా సూపర్ సిక్స్ హామీలను పథకాలుగా నెరవేర్చి సూపర్ హిట్ అనిపించే విధంగా తల్లికి వందనం పథకానికి గాను 67.27 లక్షల మంది విద్యార్థులకు సుమారు 10,090 కోట్ల రూపాయలు సాయం అందించిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. అలాగే... స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం 2 పథకం కింద ఇప్పటికే 4 కోట్ల సిలిండర్లు పంపిణీ, అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు 3 విడతలు కలిపి 8,985 కోట్లు జమ, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛను పథకము కింద 63,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిబద్ధతను చూపిస్తున్న గొప్ప ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క సొంతం అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర పెట్టుబడులకు స్వర్గధామంగా మారిపోయాయని, ఇందులో విశాఖపట్నం ఐటి రంగ పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా అంతర్జాతీయ ఖ్యాతి గడించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు చాంద్ బాషా, గాజుల భగత్, గంగనపల్లి రమేష్, సులేమాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలతో కూల్చివేత దారుణం : సిపిఐ



**శ్రీకాళహస్తి రూరల్, మే 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి రూరల్ ప్రాంతం ఉన్నటువంటి రెడ్డిపల్లి బీసీ కాలనీకి చెందిన మల్లికార్జున అప్పు చేసి నిర్మించుకున్నటువంటి ఇంటిని ప్రభుత్వ అధికారులు యంత్రాలతో తొలగించడం దారుణమని సిపిఐ నాయకులు మించల శివకుమార్ ఖండించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంటి స్థలాలు లేక ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్నటువంటి నిరుపేద కుటుంబానికి సంబంధించినటువంటి మల్లికార్జున ఇంటికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దారుణమని దయపట్టారు. రెడ్డిపల్లిలో ఇంటి స్థలాల కోసం గత పది సంవత్సరాలుగా అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన నిరుపేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలు లేని రాజ్యాన్ని తీసుకురమ్మని ప్రకటన చేస్తున్న చేస్తున్న క్రింద స్థాయిలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని కొనియాడారు బడా భూస్వాములు స్థానికేతరులు దర్జాగా ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్న వారి జోలికి వెళ్లగానే స్థానికంగా ఉన్నటువంటి నిరుపేదలు ఉన్నటువంటి భూములను కొల్లగొట్టడం మరి దారుణం అన్నారు. ప్రభుత్వం భూమలన్నీ ఆక్రమించుకున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మండలంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అందరినీ సమీకరించి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## నిరుపేదలకు ఉచిత వైద్యం అందించడం మా లక్ష్యం

-ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్



**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్ జలుబు, జ్వరం దగ్గు కంటిచూపు, దంత వైద్యం స్త్రీల ఆరోగ్యం రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఎంజీఎం ఆసుపత్రి అధినేత గుడ్లూరు మయూరిని సంప్రదించి నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రెస్ క్లబ్ తరఫున చేయించాలని కోరగా సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేసారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది ఆరోగ్య సంబంధిత సలహాలను అడిగి తెలుసుకున్నారు. ప్రెస్ క్లబ్ వారు ఎంజీఎం హాస్పిటల్స్ వైద్య బృందం కలిసి గతంలో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించి ఎంతో మందికి ఉచితంగా మందులు కూడా అందించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఆలోచనలకు అనుగుణంగా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంజీఎం యాజమాన్యానికి శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత, ఎముకల సంబంధిత, స్త్రీ సంబంధిత, చిన్న పిల్లల సంబంధిత మరియు జనరల్ సర్జన్ డాక్టర్ లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వివేక్ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఓ ఆర్ ఎస్ అవసరమగు చల్లని పానీయాలు తీసుకుంటూ తగు జాగ్రత్త లు తీసుకోవాలని అత్యవసర సమయాల్లో హాస్పిటల్స్ నందు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు.

## రక్తహీనత పై అవగాహన సదస్సు

**శ్రీకాళహస్తి రూరల్, మే 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి రూరల్ మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీలో



కిషోర్ బాలి కలకు బాలికల సాధికారిత మనందరి బాధ్యత అనీమియా రక్తహీనతపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏం పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మల్లీశ్వరి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆకుకూరలు కాయగూరలు పండ్లు గుడ్లు , రాగిజావ, ఐరన్ అధికంగా ఉన్న గోంగూర మునగాకు ఆకుకూరలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని కౌమార దశలో ఏర్పడే పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు ప్రియాంక హరిత మాట్లాడుతూ కిశోరి వికాసం పై వేసవి సెలవుల్లో మే ఒకటి నుంచి జూన్ 12 వరకు కిషోర్ బాలికలకు యుక్త వయసులో వచ్చే శారీరక మానసిక మార్పులు వలన జరిగే సంఘర్షణలు ఎదుర్కొని విద్యలో రాణించాలని ఎలాంటి ప్రలోభావాలకు లోను కాకుండా భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని మెలగాలని అవగాహన కల్పించారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కిషోర్ బాలికలకు తల్లిదండ్రులు 18 సంవత్సరాలు దాటే వరకు వివాహ ప్రయత్నాలు చేయవద్దని వారిని విద్యలో ప్రోత్సహించాలని కోరారు అనంతరం కిషోర్ బాలికలతో బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దామని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చైతన్య ఆశ వర్కర్ రేవతి అంగన్వాడి టీచర్లు సౌజన్య మంజుల వాణి కిషోర్ బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

**తిరుపతి, మే 8 ప్రభాతవార్త:**

తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళలు, యువతుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో శక్తి టీమ్ ఎంఆర్ పల్లి ప్రాంతంలోని కోచింగ్ ఇన్స్టిట్యూట్‌లో ఈగల్ టీమ్‌తో కలిసి కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. మహిళల భద్రత, సైబర్ నేరాలు, చైల్డ్ మ్యారేజ్, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్, డయల్ 112, సైబర్ హెల్ప్‌లైన్ 1930 వినియోగంపై కీలక సూచనలు ఇచ్చారు.

# తిరుపతి డివిజన్

## ఈశ్వర్‌రెడ్డిని పరామర్శించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తిరూరల్, మే 8 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డిని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మండలంలోని ఎంపేడు గ్రామానికి వెళ్ళిన శాసనసభ్యునికి తెలుగుదేశం వర్గాలు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. ఇటీవల ఈశ్వరరెడ్డి మోకాలి ఆపరేషన్ చేయించుకొని ఇంటిలో బెడ్ రెస్టులో ఉన్న, ఆయనను పరామర్శించారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్ఏను తెలుగుదేశం వర్గాలు కలిసాయి వారితో సరదాగా మాట్లాడుతూ వారితో కలసి అల్పాహారం తీసుకున్నారు. పరిపాలనకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూటమి గురించి ఏం అనుకుంటున్నారు. ఇస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలేమిటి? ఇంకేం కావాలని కోరుకుంటున్నారు. అనే అంశాలకు సంబంధించి పంచుకున్నారు. తన తండ్రిలాగే తాను మీ మనిషి అని మీకు ఏఅవసరం వచ్చినా ఏఆపద వచ్చినా మీ కుటుంబసభ్యుడుగా నేనున్నానని మరవద్దుఅనిప్రజలకు భరోసా ఇచ్చారు. ఎంఎల్ఏతో పాటు బొజ్జల రిషితారెడ్డి, జడ్‌పిటిసి సుబ్బారెడ్డి, ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు, సీనియర్ పార్టీ నాయకుడు పాపిరెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో గుడిమల్లం ఛైర్మెన్

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త:**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన వాయులింగేశ్వరుని సన్నిధిలో శుక్రవారం గుడిమల్లం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ బత్తలగిరి నాయుడు దంపతులు పూజలు జరిపించుకున్నారు. ఇటీవల గుడిమల్లం ఆలయ కుంబాభిషేకంను అంగరంగ వైభవంగా ఎలాంటి విఘ్నాలు లేకుండా జరిపించి ప్రజల ప్రసంశలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో గిరి నాయుడు దంపతులు పూజలు జరిపించారు. ఎఇఒ మోహన్ స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## అనుబంధ ఆలయా దర్శన వేళలు కుదించకండి : మాజీ ఛైర్మన్

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయాల్లో దర్శన వేళలు కుదించడం సరికాదని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శుక్రవారం అన్నారు. శ్రీకాళహస్తి పట్టణ పరిసర ప్రాంతాల్లోని అనుబంధ ఆలయాలకు స్థానిక భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు తమ సమయ అవకాశాలను బట్టి దర్శించుకుంటూ పూజలు చేసుకుంటారన్నారు. దేవస్థానం తాజాగా అనుబంధ ఆలయాల్లో దర్శన వేళలను ఉదయం 8 నుంచి 11 వరకు, సాయంత్రం నాలుగు నుంచి ఏడు గంటల వరకు నిర్ణయించటం సరికాదన్నారు. స్థానికులు ఉదయాన్నే తమ తమ విధులకు వెళ్ళే ముందు ఆలయాలకు వచ్చి దేవుని దర్శించుకొని వెళ్తారు. అలాగే సాయంత్రం మహిళలు తమ సమీపంలోని ఆలయాలకు వచ్చి దీపారాధన పూజల్లో పాల్గొన్ని దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. అయితే రాష్ట్రంలోని ఇతర దేవాలయాల్లో సంప్రదాయాలు విధానాలకు భిన్నంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ వాటి అనుబంధ ఆలయాల్లో నిత్య పూజలు జరుగుతున్నాయని శ్రీనివాసులు వివరించారు. అలాంటి ఆలయాలకు సంబంధించిన వేళల్లో మార్పు చేయటం ప్రభుత్వ కార్యాలయాల సమయంలో ఏర్పాటు చేయటం తగదన్నారు. శ్రీకాళహస్తిలోని ప్రతి అనుబంధ ఆలయానికి పురాణ ప్రసిద్ధి ఉందని అలాంటి ఆలయాలను సుప్రభాత వేల సాయం సంధ్య వేళ పూజా జరిగేలా ఆలయ ఇఒ తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు కోరారు.

## వార్తకు స్పందన

కల్లిపూడి గ్రామానికి నిరంతర విద్యుత్

**తొట్టంబేడు మే 8 ప్రభాతవార్త:**



మండలంలోని కల్లిపూడి గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ శాఖాధికారులు ప్రణాళిక రూపొందించారు. వార్త దినపత్రికలో శుక్రవారం అంధ కారంలో కల్లిపూడి గ్రామం అనే శీర్షికను ప్రచురించిన విషయం విదితమే. స్పందించిన గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎంఎల్ఏ సతీమణి బొజ్జల రిషితారెడ్డి స్పందించారు. గ్రామానికి సంబందించి ఆమె మాట్లాడుతూ తాను దత్తత తీసుకున్న గ్రామానికి మహర్దశ కల్పించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. అభివృద్ధి పథంలో కల్లిపూడి గ్రామం పయనిస్తుంది. ఎమ్మెల్యే బజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజనాయుడు చొరవతో కల్లిపూడి గ్రామానికి నిరంతర విద్యుత్ అందిస్తున్నామని ఏపీ ఎస్పిడిసిఎల్, ఎఇ బాలాజీ తెలిపారు. కల్లిపూడిలో విద్యుత్ సమస్యపై మండలంలోని కల్లిపూడి గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో ఏడిఈ సుధాకర్ ఆదేశాలతో సూచనలతో నిరంతర విద్యుత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. కల్లిపూడి గ్రామాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి దత్తత తీసుకున్నారు. దీంతో ఆ గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ఇందులో భాగంగానే శుక్రవారం సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మార్చేసి, 3 ఎన్ ఓ ఎస్ 63కెవి త్రీఫేస్ నిరంతర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పాత పోల్స్ తీసివేసి ఆ స్థానంలో కొత్త 9.1 ఎం టి ఎస్ పి ఎస్ సి సి పోల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో కలిపి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలు నేర్చుకోవాలి

**రేణిగుంట, మే 8 ప్రభాతవార్త:**




విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యల ద్వారా నైపుణ్యాలు నేర్చుకోవాలని రాస్ బాలాజీ బాలవికాస్ చైల్డ్ ఫండ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ రాస్ కార్యాలయం నందు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా రాస్ రేణిగుంట మండలంలోని 40 గ్రామాలకు చైల్డ్ ఫండ్ ఆర్థిక సహాయంతో దత్తత తీసుకున్నామని తెలిపారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు సరైన కోర్సుల ఎంపిక పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కోర్సుల ఎంపికతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందగలిగే విధానాన్ని వివరించామన్నారు. వృత్తి విద్య కోర్సులు పూర్తయిన తర్వాత త్వరగా ఉద్యోగాలు లభిస్తాయి అన్నారు. కార్యక్రమంలో కృషి విద్య కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ నిపుణులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, జాన్ ప్రభాకర్, దాదాపు 150 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.